# Crime News దిక్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం, ఫిబ్రవరి 20, 2025 | సంపుటి - 20 | సంచిక 143 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

### కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు
### వీడియోను విడుదల చేసిన ఎలన్ మస్క్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్ర వేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహా వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది. మానవ హక్కులను పూర్తిగా ఉల్లంఘించే షాకింగ్ దృశ్యాలు బయటకు వచ్చాయి.

మిగతా 2లో



## వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

### 4వేలకు పైగా చనిపోయిన కోళ్లు
### సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు

2

వనపర్తి : జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోడ్చేశారు.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

### అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
### పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
### బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్

**తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.**

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు.

మిగతా 2లో



## ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

### రేఖాగుప్తాను సిఎంగా ఎంపిక చేసిన బిజెపి

### ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం
### ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం
### నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం
### ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఎ పక్ష నేతలు



ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు.

న్యూఢిల్లీ : విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది.

2లో



## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

హైదరాబాద్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.



## పగటి కలలుకంటున్న గులాబీ నేత

### మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
### విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి

2

హైదరాబాద్ : మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న

## లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

### అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య



సూర్యాపేట : దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యులర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యులర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు.

2లో

## ఎప్రిల్ 27న బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

### ప్రజా ఉత్సవంగా బిఆర్ఎస్ రజతోత్సవం
### ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ : కెటిఆర్

హైదరాబాద్ : భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు

2లో



## రైతులకు కేంద్రం శుభవార్త

### 24న పిఎం కిసాన్ నిధులు విడుదల



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తుంది

### బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు : ఎంపీ ఈటల రాజేందర్

2

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడుస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఇలాగే చేస్తే కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు కూడా పడుతుందని హెచ్చరించారు.

# వందశాతం మళ్లీ మనదే అధికారం

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ ఛైర్మన్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు హాజరయ్యారు.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

ట్రంప్ వలసదారులను బహిష్కరించే విధానానికి వ్యతిరేకంగా అనేకచోట్ల నిరసనల జరుగుతున్న నేపథ్యంలో ఈ వీడియోను విడుదల చేశారు. అదే సమయంలో ట్రంప్ ప్రభుత్వం 300 మందికి పైగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించింది. బహిష్కరించబడిన వారిలో ఎక్కువ మంది ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, చైనా వంటి దేశాల నుండి వచ్చారు. వారి మొబైల్ ఫోన్లు, పాస్‌పోర్ట్‌లు జప్తు చేయబడ్డాయి. వారిని పనామాలో నిర్బంధంలో ఉంచారు. నివేదికల ప్రకారం, పనామాను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ ఒత్తిడి వ్యూహంలో భాగంగా వలసదారులను పనామాలోకి అక్రమంగా తరలించారు. భారతదేశంతో సహా ఆసియా దేశాల నుండి వలస వచ్చిన వారిని అమెరికా బహిష్కరిస్తున్నందున, తాత్కాలిక ఆశ్రయాన్ని సిద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కోస్టారికా మంగళవారం అధికారికంగా ప్రకటించింది. మొదటి దశలో 200 మంది ప్రయాణికులతో కూడిన విమానం బుధవారం దేశంలోని జువాన్ శాంటామారియా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది.

# వనవర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

# సిఎంగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు

### ఢిల్లీ ప్రజలకు సేచేసే భాగ్యం లభించింది

### ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన రేఖాగుప్తా

### అభినదనలు తెలిపిన అతిషి, కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ను భాజపా ఎంపిక చేయడంతో ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తనకు దిల్లీకి నాలుగో మహిళా సీఎంగా అరుదైన అవకాశం దక్కడంపై ఆనందం వ్యక్తం చేశారు. గతంలో సుష్మాస్వరాజ్ (భాజపా), షీలాదీక్షిత్ (కాంగ్రెస్), ఆతిశీ (ఆప్) దిల్లీ సీఎంలుగా సేవలందించగా.. తాజాగా నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ఎంపిక కావడం గమనార్హం. ఈ సందర్భంగా భాజపా అగ్రనాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.'నాపై నమ్మకం ఉంచి సీఎం బాధ్యతల్ని అప్పగించినందుకు పార్టీ అధిష్ఠానానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. మీ నమ్మకం, మద్దతు నాకు కొత్త శక్తిని, ప్రేరణను ఇచ్చాయి. దిల్లీలోని ప్రతి పౌరుడి సంక్షేమం, సాధికారత, సమగ్రాభివృద్ధి కోసం పూర్తి నిజాయతీతో, అంకితభావంతో పనిచేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకొని దిల్లీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు నిబద్ధతతో పనిచేస్తా' అని పేర్కొన్నారు. నూతన సభాపక్ష నేతగా ఎన్నికైన రేఖా గుప్తాకు భాజపా నేతలతోపాటు ఇతర పార్టీల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. రేఖా గుప్తాకు అభినందనలు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తారని ఆశిస్తున్నా. దిల్లీలో అభివృద్ధి పనులకు భాజపాకు తమ మద్దతు ఇవ్వడంలో ఎప్పుడూ ముందుంటుందని చెప్పదలచుకున్నా. రేఖాగుప్తా నాలుగో మహిళా సీఎంగా ఉండటం మంచి విషయం. మహిళలు రాజకీయాల్లో ఎంతో గొప్ప ఉత్సాహంతో కనబడుతున్నారని ఆప్ నేత, ఆపద్ధర్మ సీఎం ఆతిశీ అన్నారు. దిల్లీ సీఎంగా ఎంపికైన రేఖా గుప్తాకు అభినందనలు. దిల్లీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఆమె నెరవేరుస్తారని ఆశిస్తున్నా. దిల్లీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేసే ప్రతి పనికీ మేం మద్దతు ఇస్తాంఅని ఆప్ అధినేత కేజీవ్రాల్ అన్నారు

# హైదరాబాద్ వేదికగా ప్రపంచ అందాల పోటీలు

### 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం

హైదాబాద్ : ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక కానున్నది. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లోనే నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కిపైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఏ పర్పస్ అనే థీమ్‌తో ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనుండగా.. దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకబోతున్నది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారు. గతంలో న్యూఢిల్లీ, ముంబయి నగరాల్లో ఈ అందాల పోటీలు జరిగాయి. 71వ ఎడిషన్ ముంబయిలో నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాయి. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానిస్తుంది. గొప్ప చేనేత వారసత్వం.. అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు.. అరుదైన వంటకాలు.. విభిన్నమైన కళా వారత్వం ఉన్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ప్రకటించారు.

# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తుంది

బుధవారం మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందర్.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని విమర్శించారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3 రెట్లు అధికంగా పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈటల ఆరోపించారు. జాతీయ రహదారుల కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని.. కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫీల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. గ్రీన్ ఫీల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఈటల విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా కళ్లు తెరవాలని హితవు చెప్పారు ఎంపీ. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తామని ఎంపీ ఈటల ప్రకటించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే పరిస్థితి లేదని ఈటల స్పష్టం చేశారు. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారాయన. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు చట్టబద్ధత ఉందా? అని ఎంపీ ప్రశ్నించారు. తమిళనాడులో చేసిన విధంగా చేస్తే స్వాగతిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీకి కట్టుబడి కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

# కాశ్మీర్‌పై మరోమారు పాక్ అక్కసు

### ధీటుగా తిప్పికొట్టిన భారత్

న్యూఢిల్లీ : అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు ఓ దురలవాటుగా మారింది. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెల్లుమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దానికి బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ వాటికి దీటుగా బదులిచ్చారు. 'ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు' అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. కొన్నినెలల క్రితం జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. 'కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది' అని సోదాహరణంగా పాక్‌కు మొట్టికాయలు వేశారు. కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్‌కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

న్యూఢిల్లీ : భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

## మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం పునరుద్ధరణ

### లాంఛనంగా ప్రారంభించిన ప్రత్యేక కార్యదర్శి సిసోడియా

మదనపల్లె : మదనపల్లిలో పునరుద్ధరించిన సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా బుధవారం ప్రారంభించారు. సిసోడియాకు కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా సిసోడియా మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం జూలైలో అగ్ని ప్రమాదం సంభవించి సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్ధమైన సంఘటన అందరికీ తెలిసిందేనన్నారు. సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ చొరవ తీసుకుని తిరిగి కార్యాల యాన్ని పునరుద్ధరించడంతో మళ్లీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అగ్ని ప్రమాదంలో దాదాపు 2,400 దస్త్రాలు దగ్ధం కాగా తిరిగి వాటిని పూర్తి స్థాయిలో సేకరించిన్లు తెలిపారు. ప్రమాదంపై పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు ఆర్‌డి ఒలు, కొంత మంది సిబ్బందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత తాను మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన సమ యంలో ప్రజల వద్ద నుంచి 484 అర్జీలను స్వయంగా తీసుకున్నానని, వాటిల్లో దాదాపు 80 శాతం పూర్తయ్యాయని మిగతా అర్జీలను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. డిప్యూటీ తహశీల్దార్ల కొరత, తహశీల్దార్ల నియామకం పై మాట్లా డుతూ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా డిప్యూటీ తహశీల్దార్లను త్వరలోనే నియమిం చడం జరుగుతుందని చెప్పారు. ప్రమోషన్ల విషయంపై, హైకోర్టులో కేసు జరుగుతోందని, త్వరలోనే కేసు పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయాన్ని పునరుద్ధరించి మళ్లీ ప్రారంభించడానికి వచ్చిన సిసోడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించుకోవడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికెట్ : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్‌ను అందుకుంది. రెవెన్యూ, సాధారణ పరిపాలన, విపత్తు నిర్వహణ తదితర పాలనా విషయాలకు సంబంధించి, ఐఎస్ఓ ప్రమాణాలను అనుసరిస్తూ, నాణ్యతతో కూడిన సేవలను ప్రజలకు అందించడాన్ని హైదరాబాదుకు చెందిన గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గుర్తిస్తూ మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి 17న, ఐఎస్ఓసర్టిఫికెట్ను అందించింది. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి మదనపల్లికు విచ్చేసిన ఆర్‌పి సిసోడియాకు కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం అందుకున్న ప్రతిష్టాత్మక ఐఎస్ఓ ఫోటో ఫ్రేమ్‌ను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌లను ఆర్‌పి సిసోడియా, ప్రత్యేకంగా అభినందించారు.

## రైతులకు కేంద్రం శుభవార్త



బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ. 2వేలు జమా కానున్నాయి. ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్‌పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..

# ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

# పగటి కలలుకంటున్న గులాబీ నేత

వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

# ఎప్రిల్ 27న బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు.

## లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు. బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

# మరాఠా సామ్రాజ్య వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్

- మొఘలుల బారి నుండి భారతదేశాన్ని కాపాడటంలో యుద్ధ వీరుడు శివాజీ మహరాజ్
- ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ జయంతిని 33వ డివిజన్‌లో

ఘనంగా నిర్వహించడం జరిగింది : మద్దెల దినేష్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ఛత్రపతి శివాజీ మహారాజ్, ఫిబ్రవరి 19, 1630న శివనేరి కొండ కోటలో జన్మించారు, ప్రముఖ మరాఠా యోధుడు, పశ్చిమ భారతదేశంలో మరాఠా సామ్రాజ్య స్థాపకుడు అని మద్దెల దినేష్ పేర్కొన్నారు. గోదావరిఖని లోని 33వ డివిజన్ లో శివాజీ మహారాజ్ 395వ జయంతిని డివిజన్ ప్రజల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగిందని స్థానిక డివిజన్ యువకుడు వడ్లకొండ అకాష్ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ శివాజి జీవితం, వారసత్వం భారత చరిత్రలో చెరగని ముద్ర వేసిందిని మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ప్రతిఘటన స్ఫూర్తిని స్వపరిపాలన కోసం తపనను మూర్తీభవించిందన్నారు. శివాజీ మరాఠా సైన్యాధిపతి షాహాజీ భోంస్లే, జీజాబాయి దంపతులకు జన్మించారని, ఆయన బోధనలు ఆయన బాల్య జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయని, జీజాబాయి ఆయనలో తమ భూమి, ప్రజల పట్ల గర్వం బాధ్యతను నింపారన్నారు. చిన్నప్పటి నుంచీ శివాజీ అసాధారణమైన నాయకత్వ లక్షణాలను బలమైన న్యాయ భావాన్ని ప్రదర్శించేవారన్నారు. దాదాపు 16 సంవత్సరాల వయస్సులో, శివాజీ నమ్మకమైన అనుచరుల బృందాన్ని సమీకరించి, మరాఠా రాజ్యాన్ని స్థాపించడానికి తన ప్రచారాన్ని ప్రారంభించాడని, 1645 లో అతను తన మొదటి కోట అయిన టోర్నాను స్వాధీనం చేసుకున్నాడు, ఇది నాయకుడిగా తన ప్రయాణానికి నాంది పలికిందన్నారు. తరువాత కొన్ని సంవత్సరాలలో, అతను వ్యూహాత్మకంగా అనేక కోటలు భూభాగాలను సంపాదించాడని , గెరిల్లా యుద్ధ వ్యూహాలను ఉపయోగించాడని, అది అతని ట్రేడ్‌మార్క్‌గా మారిందన్నారు. శివాజీ జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టాలలో ఒకటి జూన్ 6, 1674న రాయ్‌గఢ్ కోటలో ఛత్రపతిగా పట్టాభిషేకం, ఈ సంఘటన సార్వభౌమత్వాన్ని ప్రకటించడం మరాఠా సామ్రాజ్యాన్ని అధికారికంగా స్థాపించడం, గొప్ప వైభవంగా నిర్వహించిన పట్టాభిషేక కార్యక్రమంలో, స్వతంత్ర పాలకుడిగా ఆయన చట్టబద్ధతను నొక్కి చెప్పే ఆచారాలు ఆచారాలు ఉన్నాయన్నారు. మొఘల్ ఆధిపత్యం నుండి స్వయంప్రతిపత్తి కోసం మరాఠాల ఆకాంక్షను సూచించే ఒక సంకేత క్షణం అన్నారు. శివాజీ పరిపాలన ప్రగతిశీల విధానాలు సమర్ధవంతమైన పాలనతో గుర్తించబడిందని తీరప్రాంతాలను కాపాడటంలో నావికా ఆధిపత్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, అతను ఒక బలమైన నావికా దళాన్ని స్థాపించాడు. అతని పరిపాలనా సంస్కరణలలో క్రమశిక్షణ కలిగిన సైనిక నిర్మాణాన్ని సృష్టించడం, ఆదాయ సంస్కరణలను ప్రవేశపెట్టడం వాణిజ్యాన్ని ప్రోత్సహించడం ఉన్నాయి. అతను మత సహనాన్ని కూడా నొక్కి చెప్పాడు. విభిన్న సమాజానికి మద్దతు ఇచ్చాడు, తన ప్రజలందరికీ న్యాయం జరిగేలా చూసుకున్నాడన్నారు. శివాజీ మొఘల్ సామ్రాజ్యంతో ఇతర పొరుగు రాష్ట్రాలతో నిరంతరం ఘర్షణలో ఉన్నాడు. 1666లో ఔరంగజేబు ఖైదు చేసిన తర్వాత ఆగ్రా నుండి తప్పించుకోవడం అతని చాతుర్యం దృఢ సంకల్పాన్ని ప్రదర్శించింది. ఈ సాహసోపేతమైన చాకచక్యమైన దృఢమైన నాయకుడిగా అతని ఖ్యాతిని పదిలం చేసింది. శివాజీ మహారాజ్ ఏప్రిల్ 3, 1680న రాయ్‌గడ్ కోటలో మరణించాడు. అతని మరణం శూన్యాన్ని మిగిల్చింది, కానీ అతని వారసత్వం అతని వారసులు మరాఠా సామ్రాజ్యం ద్వారా కొనసాగింది. ఇది మొఘల్ అధికారాన్ని సవాలు చేస్తూ దాని భూభాగాలను విస్తరించడం కొనసాగించిందన్నారు. శివాజీ మహారాజ్ జీవిత కథ ఆయన దార్శనికత, ధైర్యం నాయకత్వానికి నిదర్శనం. ఫిబ్రవరి 19, 1630న ఆయన జననం జూన్ 6, 1674న ఆయన పట్టాభిషేకం, ఆయన విశిష్ట ప్రయాణం ప్రారంభం శిఖరాన్ని సూచించే రెండు కీలకమైన తేదీలు. మరాఠా గుర్తింపుకు వలసవాద సామ్రాజ్య శక్తులకు వ్యతిరేకంగా విస్తృత భారతీయ ప్రతిఘటనకు ఆయన చేసిన కృషికి గాను ఆయన భారత చరిత్రలో గౌరవనీయమైన వ్యక్తిగా నిలిచిపోయరని నేటి యువత వారి ఆదర్శంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం వడ్లకొండ అకాష్ జెండా ఆవిష్కరించారు. ఇంకా డివిజన్ పెద్దమనుషులు మహిళల, యువకులు మేదరి శ్రీనివాస్, పెరక శ్రీనివాస్, మద్దెల రామస్వామి, తలపల్లి రవి, రమేష్, అభి, పద్మ, అర్చన, సుజాత, మౌనిక, రజిని, భావని, తులసిలత, అనిత, సుమలత, అనసూర్య, ప్రేమ లత, వెంకటమ్మ, శ్రీదేవి, శ్రీలత, శేషిరేఖ, అనూష, స్వరూప, అరుణ, పొగాకు గోవర్ధన్, దేగ శ్రీనివాస్, బిట్టు అశోక్, అభిలాష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీకి నివాళులు అర్పించిన జన సైనికులు





**కూకట్ పల్లి ఫిబ్రవరి 19 (ది క్రైమ్ న్యూస్):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1 లో గల చత్రపతి శివాజీ విగ్రహం వద్ద చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు యోగేష్ ప్రభు నిర్వహించిన కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పాల్గొని చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు కొల్లా శంకర్, ఎన్. నాగేంద్రబాబు మాట్లాడుతూ చత్రపతి శివాజీ 17 ఏళ్ళ చిరు ప్రాయంలోనే యుద్ధం చేసి, కోటలను గెలుస్తూ, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, వారి దురాగతాలకు చరమ గీతంపాడి భారతదేశానికి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సనాతన ధర్మాన్ని పరిరక్షించుట, భారతదేశ ఐక్యత పవన్ కళ్యాణ్ పోరాటపటిమలో చత్రపతి శివాజీ స్ఫూర్తి కూడా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్ , అడబాల షణ్ముఖ, పోలే బోయిన శ్రీనివాస్, బలిజేపల్లి శంకర్రావు, గోపి, శ్రీను బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ఇల్లందకుంట, ఫిబ్రవరి 19 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి మండలంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి నీ నిర్వహించనైనది. ఛత్రపతి శివాజీ గారు 17 ఏళ్ల వయస్సులో తన తల్లీ పిలుపు మేరకు కత్తి చేత బట్టి 390పైగా యుద్దాలు చేసే విజయం సాధించారు ఒరంగజేబు మొగుళ్ళులలో పాలన నలో ప్రజలను.. మహిళలపైన అరాచకాలు ఎక్కువైన సందర్భంలో యుద్ధం చేసే ప్రజలను కాపాడినారు. అని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు.. జిల్లా సోషల్ మీడియాలో కన్వీనర్ టీ. వీరన్న. డివిజన్ అధ్యక్షుడు . ప్రభాకర్.. గ్రామ శాఖ అధ్యక్షుడు గారంపల్లి అగ్రయ్య గారు మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్ గారు ఇల్లంద కుంట మండల యూత్ అధ్యక్షులు గైకోటి రాజు మరియు కుల సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 19( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి నియోజక వర్గం కాల్వశ్రీరాంపూర్ మండలం ఆరెపల్లిలో బుధవారం ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆరె కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ సర్పంచ్ దేవేందర్రావు, మండల పార్టీ అధ్యక్షుడు సదయ్య పాల్గొన్నారు.

# సింగరేణి ప్రాజెక్టులో మైన్స్ సేఫ్టీ డైరెక్టర్ సందర్శన



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసిపి.1 లో బుధవారం డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డిఎంఎస్) మెకానికల్ సుధీర్ జీ బైసరే సందర్శించారు. ఉదయం ప్రాజెక్టుకు వచ్చిన డైరెక్టర్ ను, ప్రాజెక్టు అధికారి జె. రాజశేఖర్ సాదరంగా ఆహ్వానించి మొక్కను బహుకరించి శాలువతో సత్కరించారు. ముందుగా ఆయన ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ప్రాజెక్టుకు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించారు. అనంతరం ఆఫ్ లోడింగ్ పనిస్థలాలలోని యంత్రాలను సందర్శించి, వాటి పని తీరును పరిశీలించారు. అలాగే ప్రాజెక్టు ఎక్స్ ప్యాన్షన్ కొరకు ప్రతిపాదనలు, సర్వే చేసిన ఏరియాని మ్యాప్ ద్వారా పరిశీలించారు. తదనంతరం ప్రాజెక్టులోని ఉత్పత్తి ఉత్పాదకత స్థితి గతులను, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో తీసుకోవలసిన రక్షణ చర్యలు, యంత్రాల వినియోగం, వాటి పని తీరు మొదలగు అంశాలపై చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించడానికి తగిన భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఇక డిఎంఎస్ వెంట ఏరియా ఇంజనీర్ వైవి. శేఖర బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామ్ మోహన్, మేనేజర్ ఉదయ్ హరిజన్, ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, సేఫ్టీ ఆఫీసర్ పి. శ్రీనివాస రావు, కాలరి మేనేజర్ నజీర్ అహ్మెద్, సర్వే ఆఫీసర్ నబీ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 వాగ్దానాలు ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

- సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో

ఫిబ్రవరి20న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 వాగ్దానాలను 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న హైదరాబాదులో న్యూడెమోక్రసీ నిర్వహించే ప్రదర్శన,బహిరంగసభకు ప్రజలు భారీ ఎత్తున కదిలి జయప్రదం చేయాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కాడాశి. లింగమూర్తి. పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని,పోడు భూములకు పట్టాలి వ్వాలని, రైతు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని,విద్య,వైద్య సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తిర్రి బాలకృష్ణ, బాబాన్న, తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయాలి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ వద్ద శాశ్వతంగా ఉండేలా మెట్లు ఏర్పాటు చేయాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం అధికారులను కోరారు. ఈమేరకు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసి మెట్ల నిర్మాణం చేయకపోవడం వల్ల జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహణ సందర్భంగా పూలమాలలు వేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. తక్షణమే దృష్టి సారించింది మెట్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కండె కరుణాకర్ పాల్గొన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో అధికారిని కలవకుండా అడ్డుకుంటున్న అటెండర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం అపురూపం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలోని శ్రీ అలువేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి దివ్య దర్శనం అపురూపం అని ఎమ్మార్పీఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. స్వామివారిని దర్శనం చేసుకుని వేదపండితులచే ఆశీర్వాదం పొందామని చెప్పారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన ఆలయ కమిటీ చైర్మన్, టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు, ఉద్యోగ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ ను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, తాండ్ర శ్రీనివాస్, మండల ఇంచార్జి అంబాల నరేష్, మండల అధ్యక్షులు దాసరి సతీష్, పట్టణ అధ్యక్షులు పెర్క సాగర్, ఆర్నకొండ ప్రసాద్, కనుకుంట్ల అజయ్, అంబాల రవితేజ, దూడపాక రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో పాల్గొన్న సోమవరపు లావణ్య



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా బుధవారం రోజు కస్తూరిభా కుందంపల్లి స్కూల్ లో ఉపాధ్యాయుల ను కలుసుకుని వారి యొక్క సమస్యలు, స్టూడెంట్స్ హాస్టల్ సౌకర్యాలు తెలుసుకొనడం, ఈ ఎలక్షన్స్ లో బిజెపి ఎంఎల్సీ అభ్యర్థులు మల్కా కొమరయ్య అంజిరెడ్డి కి మద్దతు నిలిచి వారికి ఓటు వేయమని , బీజేపీ కి ఈసారి అవకాశం కలిపించాలని, నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల ను పరిష్కరించడానికి బిజెపి కృషి చేస్తుందని తెల్పటం జరిగింది. ఈ ప్రచారములో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య , దళిత మోర్చా స్టేట్ జనరల్ సెక్రటరీ కాసిపేట శివాజీ, సీనియర్ నాయకులు పెద్దపల్లి రవీందర్, గాండ్ల స్వరూప, మండల్ అదెక్ష్యులు నవీన్ గౌడ్,కొమ్మల స్వామి తదితరులు పాలుగొన్నారు.

# సంపాదకీయం

## సమర్థ నాయకత్వమే కాంగ్రెస్ సమస్య !

గుర్రం ఎంత వడిగలదైనా..రౌతు సరిగా లేకపోతే అది కుంటుతూ నడుస్తుందని సామెత. ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి అదే. కాంగ్రెస్ పార్టీకి సమర్థ నాయకత్వమే ఇప్పుడు లోపం. దానిని అందిపుచ్చుకునే ప్రయత్నం చేయడంలో రాహుల్ పెద్దగా పని చేయడం లేదు. ఆయన ఛరిష్మా పనిచేయడం లేదు. గత పార్లమెంట్‌లో ప్రతిపక్షహోదా కూడా దక్కని పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష మోదా కల్పించారు. లోక్‌సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రతిపక్షనేతగా ఉన్నారు. అయితే ఆయనక ఈ దేశంపైనా, సమస్యలపైనా పెద్దగా అవగాహన లేకపోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టంగా చెప్పుకోవాలి. సమర్థత లేకపోవడం వల్లనే లోక్‌సభలో ప్రజల సమస్యలపై గట్టిగా నిలదీయలేక చతికిల పడుతున్నారు. విపక్షనేత ఎంత సమర్థుడ యితే అంతగా అధికార పక్షం ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేస్తుంది. కాంగ్రెస్‌లో ఆ లక్షణాలు కనిపించడం లేదు. అలాంటి లక్ష్యం కూడా కానరావడం లేదు. కేవలం సొంత ఎజెండాతో పోవడం వల్లనే మోడీ మరింత బలోపేతం అవుతున్నాడు. కూటమిగా ఏర్పడ్డ ఇండియా కూటమి ఓ రకంగా చెప్పాలంటే విచ్ఛిన్నం అయ్యిందనే చెప్పాలి. ఆప్ అంటే కాంగ్రెస్‌కు పడదు. కాంగ్రెస్ అంటే మమతా బెనర్జీకి పడదు. నాయకుడు అన్నవాడు విపక్షంలో ఉంటే విపక్ష పార్టీలను కలుపుకుని పోవాలి. కానీ ర ఆహుల్‌లో అలాంటి నాయకత్వ లక్షనాలు మచ్చుకైనా కానరావడం లేదు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు అధికారం వెలగబెట్టడం, అప్పులు చేయడం, రాష్ట్రాలను దివాళా తీయించడం అలవాటుగా చేసుకున్నాయి. కెసిఆర్, జగన్ పాలనతో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసాయి. క్రమక్రమంగా ఆయా ప్రాంతీయ పార్టీలను, వాటి నాయకులు రాష్ట్రాలను తమ సొంత ఆస్తులుగా,జాగీర్లుగా మార్చి ఏలుతున్నారు. అయితే వాటిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. దానికి స్పష్టమైన సంకేతంగా మన ఉమ్మడి ఎపి అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో కుటుంబ పెత్తనం, నేతల అహంకారం పెరిగిపోవడంతో ప్రజలు వారిని అధికారం నుంచి దూరం పెట్టారు. కర్నాటకలో ఓ వెలుగు వెలిగిన దేవెగౌడ, కుమారస్వామిల జేడీఎస్ ఇప్పుడు బిజెపికి తోకపార్టీగా మిగిలిపోయింది. ఇక మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌ను కూడా ప్రజలు ఊడ్చిపడేశారు. ఈ పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో పశ్చిమబెంగాల్లో మమత సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్, బిహార్‌లో నితీష్ సారథ్యంలోని జేడీయూలకు ఇదే గతిపట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. 2014కు ముందు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ స్థానాన్ని ఒక దశాబ్దం నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు ఆక్రమించు కున్నాయి. యూపిఎ కూటమిలోని పార్టీల అవినీతిని భూతద్దంలో చూపెట్టి రాజకీయాల్లోకి గోబెల్స్ ప్రచారంతో వచ్చిన అర్వింద్ కేజ్రీవాల్ సైతం నేడు అదే అవినీతి కేసులతో ప్రజల చేతిలో దెబ్బతిన్నాడు. ఇప్పుడు అవినీతి వ్యతిరేకత నినాదాన్ని తుడిచిపెట్టేశాడు. దేశానికి దిశా నిర్దేశం చేయగల సమర్థుడని నమ్మిన ప్రజలను కేజ్రీవాల్ మోసం చేశాడు. కాంగ్రెస్ ముక్త భారత్ అనే నినాదాన్ని నిజం చేయాలనే మోడీ కలలు ఏమాత్రం నెరవేరడం లేదు. ఎందుకంటే ప్రజలు మోడీ విధానాల పైనా గుర్రుగా ఉన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల,నిరుద్యోగం, జిఎస్టీ వంటి సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మరోమారు కాంగ్రెస్‌కు ఊపిరి పోశారు. మోడీ సరిగా వ్యవహరించివుంటే కాంగ్రెస్‌కు ఈ అవకాశం కూడా వచ్చివుండేది కాదు. ఉత్తరాది హిందీ రాష్ట్రాల్లో బీజేపీకి కొంత అనుకూలించి అధికారంలోకి రాగలిగి నప్పటికీ బిజెపిలో భయాందోళనలను కలిగిస్తోంది. ఎందుకంటే దాదాపు పదేళ్ల తర్వాత పార్లమెంట్లో ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకుంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ను బలీయ శక్తిగా నిలిపి జాతీయ రాజకీయాల్లో తన పూర్వవైభవానికి తీసుకొని రాకున్నా బిజెపికి డేంజర్ బెల్స్ కనిపించేలా చేశాయి. అయితే ఈ పరిణామాలతో బిజెపి మేల్కోవడం లేదు. అలాగే కాంగ్రెస్ కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అవినీతి వ్యతిరేక ప్రచారంతో దూసుకువచ్చిన కేజ్రీవాల్ సైతం కొట్టుకు పోవడంతో భారత రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద అగాథం ఏర్పడింది. దేశంలో కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనే సత్తా ప్రాంతీయ పార్టీలకు లేదు. ఉమ్మడిగా పోరాడలన్న ధైర్యం కాంగ్రెస్‌లో లేదు. సామర్థ్యం ఉన్న నాయకుడు గా రాహుల్ గాంధీ రాణించడం లేదు. పెద్ద రాష్ట్రమైన యూపీలో బీఎస్పీ పూర్తిగా చతికిలపడిపోయింది, దీంతో అక్కడి దళిత, మైనార్టీలంతా కాంగ్రెస్,సమాజ్‌వాది లను అక్కున చేర్చుకున్నారు. అయితే యోగి ఆదిత్యనాథ్ పాలన బాగున్నా జాతీయస్థాయి సమస్యలు ఆయనకు కూడా మింగుడు పడడం లేదు. విపక్ష నేతగా రాహుల్ గట్టిగా నిలబడాలంటే ఆయన చుట్టూ ఉన్న కోటరీ మారాలి. మంచి విపక్షనేతగా ఎదగాలి. సమసయలపై అధ్యయనం చేయాలి. కేవలం మోడీని తిడుతూ కూర్చోకుండా ఆయా సమస్యలను ముందుకేసుకుని పోరాడాలి. ప్రజల్లో అప్పుడే రాహుల్ పట్ల నమ్మకం ఏర్పడగలదు. ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తున్న రాహుల్ గాంధీకి ఆదరణ పెరగాలంటే పోరాటాలు చేయాలి. ఎక్కడ సమస్యలు ఉన్నా పరుగెత్తాలి. సమస్యల మూలాలను పసిగట్టాలి. ప్రజలకు అండగా పోరాడాలి. పెరిగిపోతున్న అసమానత లను, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం దాసోహం అవుతున్న తీరును మరింత సమర్థవంతంగా ప్రజలకు తెలియజేస్తూ పోరాట పంథాను మార్చుకోగలగాలి. రాహుల్ ఈ సమర్థ పోరాటమే కాంగ్రెస్ పార్టీ పునాదుల్ని మరింత సుస్థిరం చేస్తుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కినా కాంగ్రెస్ పాలనా తీరులో మాత్రం మార్పు రాలేదు. రాబోయే రోజుల్లో ఉత్తరాదిలోనూ ప్రాంతీయ పార్టీల స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవ డానికి అన్ని అవకాశాలు అధికంగా ఉన్నాయి. కావాల్సిందల్లా కార్యాచరణ. ధృఢసంకల్పం మాత్రమే.ఇది తక్షణం బీజేపీకి నష్టం కలిగించకున్నా.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తన సామర్థ్యాన్ని, బలాన్ని పెంచుకో వడానికి ఉపయోగపడ్తుంది. దీన్ని అందిపుచ్చుకునే సమర్థ నాయకత్వం రాహుల్ గాంధీకి ఉందా లేదా అన్నది ఆయన చేసే పోరాటంతో మాత్రమే తెలుస్తుంది.

# యమునా నదికి మహర్దశ పట్టనుంది



### కాలుష్యం నుంచి బయటపడేసే ప్రయత్నం

న్యూఢిల్లీ : నదులను దేవతలుగా కొలిచే మన దేశంలో జీవనదులు మురికి కూపాలుగా మారుతున్నాయి. ఇలాంటి సెంటిమెంట్లు ఏవీ లేని యూరప్, అమెరికా వంటి పశ్చిమ దేశాల్లో నదులను అత్యంత శుభ్రంగా కాపాడుకుంటున్నారు. ఆ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మన దేశంలోనూ అందిపుచ్చుకుని నదులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నదీమతల్లులకు ప్రతిరోజూ హారతి ఇస్తున్న దేశంలో.. నదీ జన్మస్థానం నుంచి సముద్రంలో కలిసే వరకు అడుగడుగునా దేవతగానే భావించాలి. అప్పుడే నదిని కలుషితం చేయకూడదన్న భావన ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. ఒకసారి నదిని శుభ్రంగా కాపాడుకోగల్గితే.. ఆ తర్వాత సుందరీకరణ పనులు కూడా చేపట్టేందుకు ఆస్కారం ఉంటుంది. యమునా నదిలో కాలుష్యం స్థాయులు నానాటికీ పెరిగిపోయింది. చఠ్ పూజ, మౌని అమావాస్య వంటి పర్వదినాల్లో నదీ స్నానాలు చేసే ఉత్తరాదివాసులకు మురికి కాలువను తలపించేలా మారిన యమునా నది ఒక శాపంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కమలదళం, ఎన్నికల్లో ఈ అంశాన్ని విస్తృతంగా ప్రస్తావించి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యమునా నది శుద్ధి పనులు చేపడతామని ప్రకటించింది. ఈ నెల 16 నుంచే యమునా నది శుద్ధి పనులను ప్రారంభించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాంశంగా మారిన యమునా నది శుద్ధి పనులు ప్రభుత్వం ఏర్పాటు కంటే ముందు నుంచే ప్రారంభమయ్యాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ యమునా నది శుద్ధి చేస్తామంటూ హామీ ఇచ్చింది. 2020లో ఆమ్ ఆద్మీ పార్టీఈ హామీ ఇచ్చినప్పటికీ.. ఐదేళ్లలో అమలు చేయలేకపోయింది. ఈ నెల 20న కొత్త ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈలోగా ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు. యమునా నది ఉత్తరాఖండ్‌లో హిమాలయాలను వీడిన తర్వాత హర్యానా, యూపీ సరిహద్దుల మీదుగా ప్రవహించి ఢిల్లీ నగరాన్ని చేరుకుంటుంది. ఇక్కడి వరకు సాగించే ప్రయాణంలో నది పెద్దగా ఎక్కడా కలుషితం కావడం లేదు. కానీ ఎప్పుడైతే ఢిల్లీలోకి ప్రవేశిస్తుందో.. అక్కణ్ణుంచే నదికి కష్టాలన్నీ మొదలవుతున్నాయి. 3 కోట్లకు పైగా జనాభా నివసిస్తున్న ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజయన్ నుంచి అనునిత్యం మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి నదిలో కలుస్తున్నాయి. ఢిల్లీని దాటిన తర్వాత మథుర, ఆగ్రా నగరాల నుంచి కూడా పెద్ద మొత్తంలో మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. ఢిల్లీలో 57 కి.మీ మేర ఈ నది ప్రవహిస్తోంది. ప్రభుత్వం ఢిల్లీలో ప్రవహించినంత మేర శుభ్రం చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం 4 అంచెల ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. వాటిలో ఇప్పటికే కలగలిసిపోయిన కాలుష్యం చెత్తను తొలగించడం ఒకెత్తయితే, ఇకపై నదిలో కలుషిత జలాలు, మురుగు చేరకుండా నిరోధించడం మరో ఎత్తు. ఇప్పటికే టన్నుల కొద్దీ చెత్త యమునా నదిలో ఉంది. దాన్ని శుభ్రం చేయడం కోసం ఫిబ్రవరి 16న యంత్రాలతో క్లీనింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ట్రాష్ స్కిమ్మర్లు, వీడ్ హార్వెస్టర్లు, డ్రెడ్జి యుటిలిటీ యూనిట్లతో నదిని శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ యంత్రాలు నదిలో అడ్డదిడ్డంగా పెరిగిన కలుపు మొక్కలను తొలగించడంతో పాటు నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తాయి. అలాగే మురుగునీటితో పేరుకుపోయిన మేటలను కూడా డ్రెడ్జింగ్ యంత్రాలు తొలగిస్తాయి. సాధారణంగా నగరాల్లో మురుగు నీరు నేరుగా నదిలో కలపకుండా శుద్ధి చేసిన తర్వాతనే విడుదల చేయాలి. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ఆ మురుగునీటిని శుద్ధి చేయడం కోసం 'సీవరేజి ట్రీట్మెంట్ ఎ÷-లాంట్లు' (÷ఖ)లు అవసరమవుతాయి. కానీ ఢిల్లీలో ఇప్పటికే ఉన్న ఎస్టీపీల సామర్థ్యం సరిపోవడం లేదు. పైపెచ్చు అవి సరిగా పనిచేయడం లేదు. దీంతో ఉన్నవాటిని పూర్తి సామర్థ్యంతో పనిచేయించడంతో పాటు కొత్తగా మరో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు గ్రహించారు. యుద్ధ ప్రాతిపదికన కొత్త ఎ÷-లాంట్లను ఏర్పాటు చేసే చర్యలకు శ్రీకారం చుట్టినట్టు అదనపు ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి వెల్లడించారు.

# కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు తాకిడి

### భారీగా తరలిసవ్తున్న భక్తులతో జనసంద్రం

### అయోధ్య రామాలయ పనులకు తీవ్ర అంతరాయం

అయోధ్య : మహాకుంభమేళా సందర్భంగా వారణాసి, అయోధ్య రామమందిరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. దీంతో ఈ రెండు నరగాల్లో వాహన రాకపోకలు కూడా ఇబ్బందిగా మారాయి. కుంభమేళా తిరుగు ప్రయాణంలో భక్తులు అయోధ్య, వారణాసిలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో అయోధ్య రామమందిరం నిర్మాణ పనులు ఆగిపోయాయని కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామాలయ నిర్మాణ పనులు 25 రోజులుగా ఆగిపోయినట్లు ఆయన తెలిపారు. మార్చి నెలలో పూర్తి కావాల్సిన పనులు జూన్ నాటికి అవుతాయని నృపేంద్ర వెల్లడించారు. అయోధ్యలోని రామ జన్మభూమి సముదాయంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులపై నృపేంద్ర మిశ్రా నేతృత్వంలో రెండు రోజులుగా సమావేశాలు జరుగుతున్నాయి. నిన్న(మంగళవారం) మె?దటి రోజు జరిగిన సమావేశంలో ఆలయానికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నృపేంద్ర తెలిపారు. ఆయన నిర్మాణాలు పరిశీలించామని, అలాగే కొన్ని కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మహాకుంభమేళా సందర్భంగా అయోధ్య బాల రాముడి దర్శనార్థం వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయ దర్శన, నిష్క్రమణ ద్వారాలను విస్తరించాలని ప్రణాళికలు రూపొందించినట్లు నృపేంద్ర తెలిపారు. దీనికి సంబంధించి నిర్మాణ కమిటీలోని ముఖ్య సభ్యులందరూ నేడు ఆలయాన్ని పరిశీలించి చర్యలు చేపడతారని చెప్పారు. అలాగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో భక్తుల బూట్లు, చెప్పులు ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. రామ జన్మభూమి సముదాయంలోని 11వ నంబర్ గేట్ నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభ మయ్యాయని, అయితే భక్తుల తాకిడి వల్ల గేట్ నంబర్ 3 పనుల పూర్తి ప్రస్తుతం సాధ్యం కాదని చెప్పారు. అయితే ప్రస్తుతం మహాకుంభమేళాకు భక్తుల తాకిడి కొంతమేర తగ్గినందున ఇప్పటికే సిద్ధం చేసిన తులసీదాస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు నృపేంద్ర తెలిపారు. మరోవైపు జూన్ నాటికి ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని, సెప్టెంబర్ నాటికి ప్రాకార నిర్మాణం పూర్తవుతుందని నిపేంద్ర వెల్లడించారు. కాగా, నేడు జరిగే సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది

# పాక్ బలూసచిస్తాన్‌లో కిరాతకం

### ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చిన దుండగుడు

లాహోర్ : పాకిస్థాన్ లో దారుణం చోటుచేసుకుంది. ఓ దుండగుడు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపాడు. బలూచిస్థాన్‌లోని రక్నీలో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన 45 మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు బస్సు ఆపి టైర్లలోని గాలి తీసేశాడు. వాహనంలోకి ప్రవేశించి.. అందరినీ గుర్తింపుకార్డులు చూపించాలని డిమాండ్ చేశాడు. అనంతరం ఏడుగురుని బస్సు నుంచి కిందికి దింపి.. వరుసగా నిలబెట్టి కాల్చి చంపేశాడు. ఈ దాడిని తామే చేసినట్లు ఇప్పటివరకు ఏ సంస్థ ప్రకటించలేదని అక్కడి సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. ఇటీవల పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ భారీ ఆత్మహుతి దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ పేర్కొనగా.. 47 మందిని మట్టుబెట్టామని బలోచిస్థాన్ తెలిపింది.


# భారతజాతి ముద్దుబిడ్డ ...శివాజీ

పుణె : భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు.. యావత్ భారతం వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే చత్రపతి శివాజీ జయంతి నేడు. మరాఠా రాజ్య స్థాపకుడు శివాజీ గొప్ప యోధుడు. అలాంటి యోధుడి జన్మధినాన్ని భారత్?లో వేడుకగా జరుపుకుంటుంటారు. మరీ ముఖ్యంగా మహారాష్ట్రలో పండగలాగా జరుపుకుంటారు. మాస్టర్ స్ట్రాటజిస్ట్?గా పేరుగాంచిన ఛత్రపతి శివాజీ మొఘులులపై అనేక యుద్దాలు చేసి మరాఠా సామ్రాజ్యాన్ని రూపొందిచాడు. 1674లో శివాజీకి చక్రవర్తీగా పట్టాభిషకం జరిగింది. అలాంటి గొప్ప వీరయోధుడి 395 వ జయంతి నేడు.ఛత్రపతి శివాజీ క్రీ.శ. 1630 ఫిబ్రవరి 19వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ బొస్లే కులానికి చందినవారు.శివాజీ దేశ, కాల పరిస్థితులను అర్థం చేసుకుని దేశాన్ని కాపాడాడు. సమాజానికి సరియైన దిశా నిర్దేశర చేశాడు. ఆ కాలంలోనే శివాజీ 'హిందవీ స్వరాజ్' ని నిర్మించాడు. అప్పటి హిందూ రాజులకు భిన్నమైన రీతిలో సరికొత్తగా ఆలోచించాడు.శివాజీ ఎంతటి ధీరాగ్రేసరుడో అంతటి దయామూర్తి కూడా. హిందూ దేశంలో హిందువులు సగర్వంగా జీవించగలిగే స్థితిని నిర్మాణం చేసినవాడు శివాజీ.



# తనకోపమె తన శత్రువు !

తిరుమల : కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన అవసరం. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింపజేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయే సరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు. పతన హేతువైన క్రోధాన్ని గెలిచి చూడు, నువ్వే విశ్వామిత్రుడివవుతావు. అందుకే మనలో ఉన్న క్రోధాన్ని జయిస్తే.. ప్రపంచాన్ని జయించడమే కాదు..భగవంతుడినీ జయించవచ్చు.



ఆధ్యాత్మికం

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

- కేజీబీవిలో విద్యార్థినులకు సరిపడా హిటర్ పంప్స్ అందుబాటులో ఉంచాలి - 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం కృషి
- పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే ప్రారంభించాలి - అభా రిజిస్ట్రేషన్ లను కట్టుదిట్టంగా నమోదు చేయాలి
- రామగిరి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







**రామగిరి(ది క్రైమ్ న్యూస్) ఫిబ్రవరి 19:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల, నాగేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,అంగన్వాడీ కేంద్రం, రామయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం, బేగంపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయం, పన్నూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, లను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులకు అవసరమైన మేర వాటర్ హీటర్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం మూడు వైపుల కాంపౌండ్ వాల్ ఏర్పాటు, డ్యూయల్ డెస్క్ లకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని, ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమమైన బోధన పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోలి ఎన్.సి.డి స్క్రిన్నింగ్ 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్.సి.డి. సర్వే చేసిన ప్రతి ఒక్కరికి అబా నెంబర్ జెనరేట్ చేయాలని అన్నారు.మాతా శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిపేలా తల్లులను ప్రోత్సహించాలని, పిల్లలకు టీకాలు సరిగా అందులో ఉండేలా చూడాలని, ఆర్.బి.ఎస్.కే ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు సక్రమంగా జరపాలని, అనేమియా నిర్మూలనకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, అనేమీయాతో బాధపడుతున్న వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. రామగిరి మండలం మేడిపల్లి గ్రామంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు జారీ చేసిన ప్రాథమిక భూసేకరణ నోటిఫికేషన్ సంబంధించి ఎంజాయ్మెంట్ సర్వే చేసి రికార్డ్ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారి పెండింగ్ ట్రెంచ్ కటింగ్ పూర్తి చేయాలని, ఎవరికైనా పేమెంట్స్ పెండింగ్ ఉంటే తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్, తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజా రాణి, ఎంఈఓ కొమురయ్య, ఎంపీ ఓ ఉమేష్, డాక్టర్ రవి సింగ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, సి.హెచ్.ఓ భరత్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యువేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కందుల సంధ్యారాణి





**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** గ్రాడ్యువేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని బలపరచడానికి బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. జనగామ మండలంలోని గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఓటర్లను కలిసి బిజేపి అభ్యర్థులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రాడ్యువేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలక్షన్ ప్రచారంలో పాల్గొని కందుల సంధ్యారాణి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ యువతకు, విద్యావంతులకు ప్రాధాన్యతనిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేస్తోంది అన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్య, ఉపాధి, అభివృద్ధి రంగాలలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చింది అని, రాష్ట్రంలో కూడా బీజేపీ బలమైన శక్తిగా ఎదిగి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉంది" అని పేర్కొన్నారు. అలాగే, ఈ ఎన్నికల్లో గ్రాడ్యువేట్ ఓటర్లు అర్హత గల అభ్యర్థిని ఎన్నుకోవడం చాలా ముఖ్యం అని తెలియజేశారు. బీజేపీ అభ్యర్థి విజయం సాధిస్తే రాష్ట్రంలోని యువతకు, ఉద్యోగస్తులకి మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రభారి అరవింద్ రెడ్డి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ రామగుండం ఇంచార్జ్ మచ్చ విశ్వాస్, రాదండి శ్రీనాథ్, గుండ బోయిన సంతోష్, బియ్యాల మహేందర్, జక్కుల ప్రవీణ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 19( ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ హాస్టల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు శుభ్రతతో కూడిన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అశోక్ నగర్ లో ఎస్సీ, బీసీ హాస్టల్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు వినియోగిస్తున్న వాష్ రూమ్స్, నిద్రిస్తున్న గదులు, స్టడీ గదులను చుట్టుపక్కల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు బేగంపేట కాంగ్రెస్ నాయకుల వినతి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్), ఫిబ్రవరి 19**: రామగిరి మండలం బేగంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పాలనాధికారి కోయా శ్రీహర్ష బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శివ ముత్తె చంద్రమౌళి ఇల్లందుల సంజీవ్ సింగరవేణ సాయిలు రేగళ్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 19( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఛత్రపతి శివాజీ మహారాజ్ యువసేన ఆధ్వర్యంలో సుల్తానాబాద్ అధ్యక్షులు ఎనగందుల సతీష్ అధ్యక్షతన ఛత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ లోని శివాజీనగర్(పూసలరోడ్) వద్ద ఘనంగా శివాజీ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భముగా హిందూ ధర్మరక్షణ,దసనాతన భారతీయత కోసం ఆవిర్భవించిన యోధుడు, భావిభారత యువతకు ఎప్పుడు ఆదర్శనాయకుడు మొగల్ దుర్మార్గ దూర్చార్యలను ఎదిరించి తన సొంత సైన్యంతో పోరాడి,హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్, భరతమాత మొఘులాల గుప్పట్లో చిక్కుకొని విలవిలాడుతున్న సమయంలో ఓహిందూ శక్తి ఈగడ్డపై పూడు పోసుకుంది, ఖడ్గం చేత పూని ప్రళయకాల రుద్రరూపణ ధరించి మొఘల్ సామ్రాజ్య పునాదులను బద్దలు కొట్టి దుర్గమ్మమైన మార్గంలో ఓటమి అన్నది లేకుండా ఒక్కొక్క దుర్గాన్ని జయిస్తూ.. మహాసామ్రాజ్యాన్ని స్థాపించిన హిందూ టైగర్ ఛత్రపతి శివాజీర 395వ జన్మదిన వేడుకలను సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని శివాజీ నగర్ వద్ద(పూసల రోడ్) ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ పూసల రోడ్డును చత్రపతి శివాజీనగర్ గా నామకరణం చేస్తూ.. ఆ స్థలములో హిందూ బంధువులు అందరూహిందూటైగర్ఛత్రపతిశివాజీవిగ్రహంఏర్పాటుకుఅన్నిపార్టీలకు అతీతంగా సహకరించాలని అందరిని కోరడం జరిగింది. సుల్తానాబాద్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ అధ్యక్షులు ఎనగందుల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.



## చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

**- అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన సోమారపు లావణ్య**



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** భారత దేశానికి హిందూ ఐక్యత తీసుకువచ్చిన గొప్ప దేశ భక్తులు, యోధులు వారి జీవితని దేశం కోసం త్యాగం కోసం చేసిన గొప్ప వీరులు ఛత్రపతి శివజీ మహారాజ్ జయంతి సందర్భంగా రామగుండం నియోజకవర్గం గౌతమినగర్ 39 వ డివిజన్ లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని బుధవారం రోజు అడిషన్ల క లెక్టర్ అరుణ శ్రీ కి బీజేపీ రామగుండం పక్షన వినతి పత్రం ఇవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోమారపు లావణ్య అరుణ్, స్టేట్ ఎస్సీ మోర్చా జీఎస్ కాసిపేట శివాజి, పెద్దపల్లి రవీందర్, సాగి కిష్ న్ రావ్, మింగనీ అశోక్‌గా. మండల్ అధిక్ష్యులు నవీన్, స్వామి స్వరూప, సునీల్, శ్రవణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**- ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్**



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని రామగుండము ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. అరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యములో జీఎం కార్యాలయం వద్ద ఉన్న శివాజీ విగ్రహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శివాజీ పరిపాలన నేటి పాలకులందరికి ఆదర్శ ప్రాయమని, తన పాలనలో కుల మతాలను సమాన దృష్టి తో చూశారన్నారు. హిందూ ముస్లిం అనే బేధ బావాలు లేకుండా దేవాలయాలు ,మసీదులను పునరుద్దరించారని కానీ కొంత మంది ఛాందసవాదులు శివాజీని హిందూ రాజుగ అభివర్ణిస్తురని , భారతీయులంతా సోదర భావం తో మెలగాలని సూచించారు. ప్రజలందరూ పరమత సహనం పాటించాలని సూచించారు. గడప లోపలే మనకు కులం మతం ఉంటాయని గడప దాటితే మనమంతా భారతీయులం అని అన్నారు. అరె కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆదర్శందే మోహన్ రావు ఆధ్వర్యములో జరిగిన ఈ కార్యక్రమములో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు ఆదర్శందే సమ్మారావు, సంఘ సభ్యులు ద్యాగం చంద్రమోహన్, లింగారావ్, వీరన్న, రాజేశ్వర్ రావు, రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, ముస్తఫా, గట్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం కులానికి రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణలో న్యాయం చేయాలి..



**జమ్మికుంట ఫిబ్రవరి 19 (ది క్రైమ్ న్యూస్):** బేడ బుడగ సంఘంలో కులానికి ఎస్సీ వర్గీకరణలో బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్ అన్నారు. విభూతి అనుమంతు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ. ఉద్యోగ అభివృద్ధి, హక్కులకై, ప్రభుత్వ పథకాల విషయంలో బుడగ జంగం వారికి ఎస్సీ వర్గీకరణలో న్యాయం చేయాలని కోరుతూ సిరిసిల్లలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వానరాశి వెంకట్, రాష్ట్ర నాయకులు పానేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డికి అండగా పట్టభద్రులు

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**



**జమ్మికుంట ఫిబ్రవరి 19 (ది క్రైమ్ న్యూస్):** బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డికి పట్టభద్రులు అండగా ఉంటారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈరోజు అంజిరెడ్డి గెలుపు కోసం జమ్మికుంట పట్టణంలో బిజెపి శ్రేణులు పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ అంజిరెడ్డి సేవా భావంతో ఎస్సార్ అనే సంచంద సంస్థను నెలకొల్పి అనేక మంది పేద విద్యార్థులకు దుస్తులు,పుస్తకాలు కొనిచ్చాడని, సౌకర్యాలు లేక మూతబడుతున్న స్కూళ్లకు లక్షలాది రూపాయలు వెచ్చించి ఫర్నిచర్,ఇతర సౌకర్యాలు కల్పించి ఆదుకున్నాడని తెలిపారు. బస్టాండ్లు,,దేవాలయాలు,ప్రజలు అత్యధికంగా సంచరించే ప్రదేశాల్లో వాటర్ ప్యూరిఫయార్ మిషన్లు ఏర్పాటుచేసి వేలాది మంది ప్రజల ఆరోగ్యాలను కాపాడడానికి ప్రయత్నం చేశాడని కొనియాడారు. గత 20 సంవత్సరాలుగా నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ఎంతోమంది యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాడని, కరోన సమయంలో కోట్లాది రూపాయల నిత్యవసర వస్తువులు, సానిటైజర్లు ఉచితంగా పంపిణీ చేసాడని గొప్ప సేవా బావం కలిగిన వ్యక్తి అంజిరెడ్డి అని కితాబిచ్చాడు.అనేక రకాల హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని సంపత్ రావు దుయ్యబట్టాడు. ముఖ్యంగా నిరుద్యోగులకు అవకాశాలు కల్పించడంలో, వారిని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సంపత్ రావు మండిపడ్డాడు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తూ ప్రపంచంలో భారతదేశానికి గుర్తింపు తెచ్చే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, సంపత్ రావు కొనియాడారు. నరేంద్ర మోడీకి మద్దతుగా పట్టభద్రులు అంజి రెడ్డి గారికి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని సంపత్ రావు పట్టభద్రులను కోరారు.సంపత్ రావు వెంట బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్,పల్లపు రవి,కొమ్ము అశోక్,రాచపల్లీ ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్,జోరుక శ్రీనివాస్,శ్రీవర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చత్రపతి శివాజీ 395వ జయంతి



**జమ్మికుంట ఫిబ్రవరి 19 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామ అధ్యక్షుడు మోకిడి రాములు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాల వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధరిసండి నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.అనంతరం నాయకుడు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్, ఫిబ్రవరి 19, 1630న మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించి, షాహాజీ భోసలే , జిజాబాయి దంపతుల కుమారుడు. నిరంతర సంఘర్షణలో పెరిగిన ఆయనలో చిన్నప్పటి నుంచీ నాయకత్వ నైపుణ్యాలు మరియు న్యాయ భావన అలవడింది. 16 సంవత్సరాల వయస్సులో, ఆయన తన మొదటి కోట అయిన టోర్నాను స్వాధీనం చేసుకున్నాడు, మరిత్నే తన భూభాగాన్ని విస్తరించడం ప్రారంభించాడు. 1647 నాటికి, ఆయన పూనే ను తన ఆధీనంలోకి తీసుకున్నారు, మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాలనే తన అన్వేషణకు నాంది పలికారు. తన వినూత్న సైనిక వ్యూహాలకు, ముఖ్యంగా గెరిల్లా యుద్ధానికి ప్రసిద్ధి చెందిన శివాజీ, రాయ్‌గడ్, సింహగడ్ మరియు పురంధరతో సహా అనేక కీలక కోటలను స్వాధీనం చేసుకున్నాడని, పశ్చిమ భారతదేశం అంతటా తన ప్రభావాన్ని విస్తరించారు. 1674లో, ఆయన రాయ్‌గడ్ కోటలో ఛత్రపతిగా పట్టాభిషేకం చేయబడ్డాడు, తన అధికారాన్ని పటిష్టం చేసుకున్నాడు. తన పాలన అంతటా, అతను మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా అనేక యుద్ధాలు చేశాడు, వాటిలో సింహగడ్ యుద్ధం మరియు అతని రాజ్య రక్షణ ఉన్నాయి. శివాజీ మహారాజ్ ఏప్రిల్ 3, 1680న అనారోగ్యం కారణంగా మరణించాడు, కానీ అతని వారసత్వం అతని వారసుల ద్వారా కొనసాగింది విదేశీ శక్తులకు వ్యతిరేకంగా మరాఠాల ప్రతిఘటనను ప్రేరేపించింది. అతను ఒక దార్శనిక నాయకుడిగా, న్యాయమైన పాలకుడిగా మరియు ధైర్యం మరియు స్వాతంత్ర్యానికి చిహ్నంగా గుర్తుంచుకుంటరని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి,వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వజ్జపల్లి ఆగయ్య, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, కమిటీ సభ్యులు రాకేష్, సురేష్, నాగరాజు, బాబురావు, చంద్రం, ఆలయ చైర్మన్ గొండే శ్రీనివాస్, రాజుతో పాటు ఆరె కుల బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిజియాబాయి ప్రేరణతో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన శివాజి

## - ఘనంగా ఛత్రపతి జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తన పరాక్రమంతో మొఘలుల గుండెల్లో నిద్రించిన హిందూ హృదయ సామ్రాట్ విరోచిత పోరాటాల కారణంగా ఇంకా సనాతన హిందూ ధర్మం మిగిలి ఉందని బజరంగదళ్ నగర సంయోజక్ బోలవేణ మణిదీప్ అన్నారు. ఛత్రపతి శివాజి మహారాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుదవారం జెండా చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణిదీప్ మాట్లాడుతూ, తల్లి జిజియాభాయి స్ఫూర్తి, తనదేశం పట్ల మంకారం శివాజీని వీరుడిగా మలిచాయని, అలాంటి శివాజీలు ప్రస్తుతం ప్రతీ ఇంట్లో పుట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్ ను సనాతన హిందూ దేశంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ అంతిమ లక్ష్యం చేరుకునే వరకు యువకులుగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. హిందూద్రోహ రాజకీయ పార్టీల పట్ల హిందువులు అప్రమత్తంగా ఉండాలని మణిదీప్ పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు విజయ, జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం, సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి, నాయకులు మురళీమోహన్, రాజ్ కుమార్, రాహుల్, సూర్య, శివ, శ్రావణ్, అవినాష్, అఖిల్, అభి, సిద్దు, వంశీ, చందు, విష్ణు, మనీ, శ్రీనివాస్, బజరంగదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తవ్వకం రవాణా పై తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**ధర్మపురి, ఫిబ్రవరి 19, (ది క్రైమ్ న్యూస్):** అక్రమ ఇసుక తవ్వకం, రవాణా పై జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ విస్తృతం గా తనిఖీ చేపట్టారు. ధర్మపురి మండలం దమ్మన్నపేట, ఆరెపెల్లి గోదావరి నది ఇసుక రీచ్ లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇసుక అక్రమంగా తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం రోజున ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట మరియు అరెపెల్లి గ్రామాల్లోని శివారులో ని గోదావరి నది ఇసుక రీచ్, వాగులను జిల్లా ఎస్పీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్న దమ్మన్నపేట గ్రామ శివారులోని గోదావరి నదిలో స్వయంగా పోలీస్ బృందాలు రెవెన్యూ మైనింగ్ రవాణా అధికారులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. గోదావరి నది తీరంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు ఇసుక లోడుతో ఉన్న వాహనాలను స్వయంగా కలెక్టర్ పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వెంటనే ట్రాక్టర్ పై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ పోలీస్ శాఖ అధికారులకు ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని పట్టుకొని వారి నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజు ఇసుక రవాణా చేస్తున్నారా ఇసుక ఎక్కడికి తరలిస్తున్నారు అని వివరాలను వారి నుండి కలెక్టర్ ఆరా తీశారు. ఇసుక రీచ్ ల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలతో రాత్రి వేళల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ పోలీసులకు సూచించారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట తహసిల్దార్, మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

## - 10 బంగారు పతకాలు, 3 వెండి పతకాలు సాధన - రాష్ట్ర స్థాయి కరాటే - కుంగ్ ఫూ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ - కరాటే పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫిబ్రవరి 16న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ - కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు.రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ 2025 పోటీలకు 12 జిల్లాల నుంచి 1000 మందికిపైగా విద్యార్థిని విద్యార్థులు వచ్చి పోటీలలో పాల్గొన్నారని, మన గోదావరిఖని కు చెందిన 20 మంది విద్యార్థిని విద్యార్థులు మాస్టర్ ఎం.రాజేశం ఆధ్వర్యంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో 10 బంగారు పతకాలు, 3 వెండి పతకాలు సాధించారని అన్నారు. రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే కుంగ్ ఫు మాస్టర్ ఎం.రాజేశం,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఆర్టీవో ఆఫీస్ ను విజిట్ చేసిన పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ నాన్ అఫీషియల్ మెంబర్ మంథని సురేష్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 19:** పెద్దపల్లి జిల్లా ఆర్టీవో ఆఫీస్ విజిట్ చేసి ఆర్టీవో రంగారావు ని, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లను, స్టాఫ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడడం జరిగిందని అలాగే వారి సమస్యలను కూడా తెలుసు కోవడం జరిగిందని పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ మేంబర్ మంథని సురేష్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీవో ఆఫీస్ స్థల సేకరణకు 7 ఎకరాల అవసరం ఉంది అందుకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి, శాసనసభ్యుల దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ప్రజల్లో రవాణా శాఖ పై అవేర్నెస్ కార్యక్రమాలు, ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది. నాకు స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా మాట్లాడిన ఆర్టీఏ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాతోపాటు హాజరైన శ్రావణ్, నాగరాజు సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 21న పెద్దపల్లికి రానున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి

## - బండి సంజయ్ సమావేశాన్ని విజయవంతం చేయండి

## - బిజెపి నేత సురేష్ రెడ్డి పిలుపు



**పెద్దపల్లి ప్రతినిధి( ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా రాష్ట్రంలో జరుగుతున్న పట్టాభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించ బోతున్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 21న జరగబోయే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి హెూదాలో మొట్టమొదటిసారి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లి కేంద్రానికి రానున్నారని పేర్కొన్నారు. బండి సంజయ్ సమావేశంతో ఎమ్మెల్సీ ఎన్నికల వాతారవరణం మరింతగా మారుతుందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున సమవేశానికి తరలిరావాలని సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సామాన్యుల గుమ్మం వద్దకే న్యాయసేవలు

## - అండగా నిలుస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ



**భూపాలపల్లి, ఫిబ్రవరి -19:(ది క్రైమ్ న్యూస్):** సామాన్యుల గుమ్మం వద్దకే న్యాయసేవలు తీసుకెళ్లడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చొరవ తీసుకుంటుందని డిప్యూటీ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ శ్రీమతి కంప అక్షయ, శ్రీమతి జి. ప్రియాంక తెలిపారు. వేశాలపల్లి గ్రామ చౌరస్తాలో బుధవారం ప్రజలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ వ్యాన్లో వేశాలపల్లి కి చేరుకున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ బృందం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా వెనకబడిన మరియు నిమ్న కులాల వారికీ, మహిళలకు, వయో వృద్దులకు ఉచిత న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ యొక్క లక్షమని వారు తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో మార్చి 08 న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కరించ బడతాయని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లింగాపూర్‌లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం లింగాపూర్ లో బిజెపి మండలాధ్యక్షుడు కందిరాజి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంది రాజీ రెడ్డి మాట్లాడుతూ..... మత మార్పిడి కోసం హింసించినా హిందూవులకోసం పోరాడి హిందూ మత సామ్రాజ్యానికి కృషి చేసిన యోధుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మాదాసు కుమార్, బీరం రమేష్ పటేల్ శివాజీ యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సాయి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం నగర పాలక సంస్థలోని పలు డివిజన్‌లలో అభివృద్ధి పనులను

## పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ బుధవారం నగరం లోని వివిధ డివిజన్ లను సందర్శించి పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 48, 42, 50 లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ లలో పురోగతి లో ఉన్న రోడ్ల వెడల్పు, సి సి రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, నీటి సరఫరా పైప్ లైన్లు, నల్లా కనెక్షన్ పనులను పరిశీలించారు. అలాగే 6, 7 డివిజన్ లలోని ఐ బి కాలనీ, సప్త గిరి కాలనీ, పవర్ హౌజ్ కాలనీలలో జరుగుతున్న వరద కాలువ నిర్మాణం తదితర పనులను పరిశీలించారు. అంతకుముందు తిలక్ నగర్ లో మణి చంద్ర మహిళా స్వశక్తి సంఘం బ్యాంక్ లింకేజ్ రుణం పొంది ఎంబ్రాయిడరీ కుట్టు యంత్రాన్ని కొనుగోలు చేసి ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్ ను సందర్శించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం మెప్మా ఆర్ పి లతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించి స్వచ్ఛ సర్వేక్షణ్ పౌర స్పందన ( సిటిజెన్ ఫీడ్ బ్యాక్ ) ప్రాధాన్యత వివరించారు. స్వశక్తి మహిళలకు, ప్రజలకు సిటిజెన్ ఫీడ్ బ్యాక్ పై అవగాహన కల్పించి రామగుండం నగరం మెరుగైన ర్యాంక్ సాధించడానికి ఆర్ పి లు సహకరించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో వార్డు అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. అర్హులైన వారిని గుర్తించి కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. పథకాలపై అవగాహన కల్పించి స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. తీసుకున్న రుణాలను స్వశక్తి మహిళలు సకాలంలో తిరిగి చెల్లించేలా అవగాహన కల్పించి వడ్డీ మినహాయింపుకు అర్హులయ్యేలా చూడాలని అన్నారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం, కుమార స్వామి, సునీల్ రాథోడ్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ,మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, కమ్యూనిటి ఆర్గనైజర్లు పాల్గొన్నారు.



# పురుష శక్తికి తాము ఏమి తీసిపోమని చాటిచేప్తుంది స్త్రీ శక్తి

## - మహిళలకు అండగా రేండ్ల దంపతులు..- ఆర్ ఎస్ కే ఆపన్నహస్తం ఆలోచన విధానం బేష్
## - ఎన్.ఎ.సి ఏ.డి రమేష్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 19:** సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో స్వశక్తి తో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకుంటూ అన్ని రంగాల్లో దూసుకు పోతున్నారు. విద్య ,వైద్య, రాజకీయాలు, సినిమాలు అంటూ ఏ రంగం అయినా పురుషులు తో సమానంగా తాము ఎందులో తక్కువ కాదు అని నిరూపించు కుంటున్నారు. తాము ఇంటికే పరిమితమే కాదు అని పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారు. పురుష శక్తికి తాము ఏమి తీసిపోమని చాటిచేప్తుంది స్త్రీ శక్తి. మహిళలు ఒకరి మీద ఆధారపడకుండా, వారు సొంతంగా ఆర్థికాభివృద్ధి మెరుగు పరచు కోవడానికి కల్వచర్ల గ్రామస్తులు రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఒక గొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో భాగంగా గ్రామంలోని 300 మంది మహిళలకు నాలుగు బ్యాచులుగా వేరుచేసి గత కొంతకాలంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి నిపుణురాళ్లతో శిక్షణ ఇప్పించారు.కావలసిన ,కత్తెరలు, జాకెట్ పీసులు, కుట్టడానికి సామాగ్రి, కుర్చీలు సొంత ఖర్చులతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని నడిపిస్తున్నారు. శిక్షణ పూర్తయిన మహిళలకు బుధవారం రోజు నుండి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. ఈ ఒకరోజు శిక్షణ తీసుకొని సర్టిఫికెట్లు పొందడం కోసం ప్రతి ఒక్క మహిళ 1250 రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది.300 మందికి కూడా రేండ్ల దంపతులే డబ్బులు చెల్లించి ఎన్.ఎ.సి సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందిస్తున్నారు. ప్రతిరోజు కూడా శిక్షణ తీసుకొని పరీక్షలు రాస్తున్న మహిళలకు ఆర్ ఎస్ కె ఆపన్న హస్తం ఆధ్వర్యంలో ఉచిత భోజనం సదుపాయం కల్పించారు.ఈ క్రమంలో బుధవారం నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి రోజుకు 15 మంది చొప్పున 300 మందికి పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయనున్నారు.ఈ సందర్భంగా ఎన్.ఎ.సి ఏ.డి రమేష్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ మహిళలకు ఎంతో లాభదాయకమని, అందుకు ప్రతి ఒక్కరూ పక్కాగా కుట్టు మిషన్ శిక్షణ పొందాలని,శిక్షణ పొందిన అనంతరం మహిళలు స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్థానికంగా కుట్టుమిషన్ కు సంబంధించి ఒక కంపెనీని ఏర్పాటు చేసి అందులో శిక్షణ పొందిన మహిళలకు ఉద్యోగాలు కల్పించాలనే రేండ్ల శారద కుమారస్వామి దంపతుల ఆశయం గొప్ప ఆలోచన అన్నారు.ప్రతి ఒక్క మహిళా ఏదో ఒక నైపుణ్యాన్ని కలిగి ఉండి స్వతహాగా ఎదగడం అనేది చాలా ముఖ్యమని అందుకు ప్రతి ఒక్క మహిళా కుట్టు మిషన్ శిక్షణను పూర్తి స్థాయిలో నేర్చుకొని స్వంతంగా ఉపాధి పొందుతూ కుటుంబంలో సమాజంలో మంచి వ్యాపారులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం లో శిక్షణ తీసుకున్న మహిళలకు రోజుకు 15 మంది చొప్పున 300 మందికి పరీక్ష నిర్వహించి వాళ్లకి ఎన్.ఎ.సి ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్టిఫికెట్స్ ప్రతి మహిళకు కుట్టు మిషన్ కు సంబంధించి ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వ ,ప్రైవేటు కంపెనీల్లో, మహిళలు ఒక కార్పొరేట్ యూనిట్ ఏర్పాటు చేసుకొని స్వయంగా జీవనోపాధిని కల్పించు కోవడానికి, అంతేకాకుండా బ్యాంకు రుణాలు కూడా తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ఇలా వివిధ రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ కుట్టూ మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం శిక్షణ నిపుణులతో, మహిళలతో మాట్లాడి పలు వివరాలను అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రేండ్ల శారదకుమారస్వామి దంపతులు, ఎన్.ఎ.సి ఇన్స్ట్రక్టర్ సబిత,లయన్స్ క్లబ్ పెద్దపల్లి మాజీ అధ్యక్షులు డా కే శ్రీనివాస్, శిక్షణ నిపుణురాలు శ్యామల స్వప్న, కే కవిత శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.







# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**రామగిరి, (ది క్రైమ్ న్యూస్), ఫిబ్రవరి 19:** సింగరేణి సంస్థ ఆర్.జి-త్రీ జి.ఎం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న హైదరాబాద్ మార్కెటింగ్ విభాగం జనరల్ మేనేజర్ డి.రవి ప్రసాద్ ను రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.రవి ప్రసాద్ సింగరేణి సంస్థలో సుమారు 39 సంవత్సరాలకు పైగా వివిధ ఏరియాలలోని గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం బి.సత్య నారాయణ, ఫైనాన్స్ ఎ.జి.ఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారి సి.హెచ్. వెంకటరమణ, అధికారులు కె.చంద్ర శేఖర్, పి.రాజారెడ్డి, డి.జనార్దనరెడ్డి, రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, నాగేశ్వరరావు, షబ్బీరుద్దీన్, ఐలయ్య, రాజేశ్వరి, విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత, కేసు నమోదు




**భూపాలపల్లి/కాటారం/ఫిబ్రవరి -19:(ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని కాటారం మండలంలో ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. మ్యాక అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 04 గంటల సమయంలో మా యొక్క సిబ్బంది విలాసాగర్, గంగారం గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా,ఎలాంటి అనుమతి పత్రాలు, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ని, అట్టి ట్రాక్టర్ ని గంగారం క్రాస్ రోడ్ వద్ద పట్టుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సరైన వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినచో అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రాజెక్టు అధికారికి వీడ్కోలు సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం ఓసీపీ.3 ప్రాజెక్టు నుండి పదోన్నతితో బదిలీ పై కొత్తగూడెం లోని ప్రధాన కార్యాలయానికి వెళుతున్న, ప్రాజెక్టు అధికారి ఎస్. మధుసూదన్ కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బుధవారం ఘన సన్మానంతో వీడ్కోలు తెలిపారు. సాయంత్రం ప్రాజెక్టు కార్యాలయానికి వచ్చిన సంఘం నాయకులు ప్రాజెక్టు అధికారి మధుసూదన్‌కు బొకే అందించి, షాలువ కప్పి సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో, సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, నాయకులు మైస రాజేష్,, హబీబ్ షా, ఇరుగురాళ్ల కిష్టయ్య, ఆకునూరి బాలంకూస్, కొంకటి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 19:** రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 179 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 88 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 38 మంది ఉద్యోగులు హాజరై, 34 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, సాయికృష్ణ, ఎస్టేట్స్ అధికారి శ్యామల, సివిల్ అధికారి ఫణీంద్ర, డివై పి.ఎం. వి.సునిల్ ప్రసాద్, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు

**భూపాలపల్లి/కాటారం/ఫిబ్రవరి -19: (ది క్రైమ్ న్యూస్):** కాటారంలో అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న మహిళపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాటారం ఎం అభినవ్ తెలిపిన వివరాలు ప్రకారం కాటారంలో ప్రభుత్వ నిషేధిత గుడుంబాను విక్రాయిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు అక్కడ తనిఖీ నిర్వహించగా సిలువెల్లా లక్ష్మి భర్త బుచ్చయ్య అనే మహిళ ఇంటిలో 5 లీటర్ల గుడుంబా దొరికినది ఆమే పై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తయారు చేసిన అక్రమంగా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ పిడిఎస్ బియ్యం పట్టివేత



**భూపాలపల్లి/కాటారం/ఫిబ్రవరి -19:(ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై కాటారం %వీ%.అభినవ్ మరియు రెవెన్యూ సిబ్బంది బుధవారం బొప్పారం క్రాస్ వద్దకు చేరుకునేసరికి ఒక టాటా ఏసీ ట్రాలీలో సుమారు 8 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం వేసుకొని గారేపల్లి వైపు వస్తుంది దానిని చెక్ చేసి పిడియస్ బియ్యం అని నిర్ధారించి బియ్యం తరలిస్తున్న డ్రైవర్ మంతెన రమేష్ మరియు వాటినీ సేకరించి, తరలిస్తున్న తాళ్లపల్లి సమ్మయ్య పై కేసు నమోదు చేశారు.

# ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

## • వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియత్రించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో ఇసుక తరలించే వాగులను ఆకస్మికంగా సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ బుధవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల నేరెళ్ళ వాగును సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ హరికృష్ణ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు. చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన సీపీ అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా సిపి ముందుగా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్ పోస్ట్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.





# ఆస్తి పన్నులలో మొదటి స్థానాన్ని అలాగే కొనసాగించండి..

## • జమ్మికుంట మున్సిపల్ ప్రత్యేక అధికారి, అడిషనల్ కలెక్టర్

**జమ్మికుంట ఫిబ్రవరి 19 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించి, నిలకడగా మొదటి స్థానాన్ని ఉంచాలని, దీనికి తొడ్పడుతున్న మున్సిపాలిటీ కమిషనర్, అధికారులకు, జమ్మికుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో పన్నుల వసూళ్ళు చేస్తున్న సుపర్ వైజర్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో పలువురితో ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నారని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలేని ఆయన తెలిపారు. జమ్మికుంట- హుజూరాబాద్ రోడ్డులో సర్వంగా సుందరమైన పుల మొక్కలను నాటాలని ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో గ్రాంట్ విడుదల అయిన మరుక్షణమే మరిన్ని చేత్త సేకరణ వాహనాలు కొనుగోలు చేద్దామని ఆయన. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి



రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు. మరియు జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజీ లను సందర్శించినారు.

# మహా శివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, ఫిబ్రవరి -19:(ది క్రైమ్ న్యూస్):** బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహాశివరాత్రి వేడుకలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, ఇరిగేషన్,మత్స్య, విద్యుత్, ఆబ్కారీ, సింగరేణి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహా శివరాత్రి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయాలను దర్శించుకునే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, పరిశుభ్రమైన త్రాగునీటి సరఫరా, వైద్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. కుంభాభి షేకం మహోత్సవాల్లో పారిశుధ్య కార్యక్రమాలు బాగా చేశారని సంబంధిత శాఖల అధికారులను, సిబ్బందిని అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే గజ ఈతగాళ్ళు ను అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున మన డిపో నుండే కాకుండా ఇతర డిపోల నుండి అధికంగా బస్సులు నడపాలని డిఎం కు సూచించారు. సింగరేణి సంస్థ ద్వారా రెస్క్యూ టీము ఏర్పాటు చేయాలని తెలిపారు. పండుగ రోజుల్లో 48 గంటలు మద్యం విక్రయాలు నిలుపుదల చేయాలని, పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆబ్కారీ అధికారు లను ఆదేశించారు. తాత్కాలిక. మరుగుదొడ్లు,భక్తులు బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారు లను ఆదేశించారు. అభిషేకం దర్శన సమయంలో భక్తులు క్రమ పద్ధతి పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేవాలయాన్ని విద్యుద్దీ కరణ, పూలతో ముస్తాబు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. వాహనాలు క్రమబద్దీకరణకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి నిర్దేశించిన ప్రాంతంలో భక్తులు వాహనాలు నిలుపుదల చేయు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పటిష్ట పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అనంతరం మహా శివరాత్రి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్ నాయక్, మత్స్య శాఖ అధికారి అవినాష్, దేవస్థానం ఈఓ మహేష్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బుధవారం పేట స్కూలును ఆకస్మాత్తుగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 19:** రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల పదో తరగతి గదులు శిథిల వ్యవస్థలో ఉన్న గదులను పరిశీలించి ప్రమాదం పోచి ఉందని పిల్లలను పక్క పొంటి గదిలోని పంపించాలని సూచించారు. అట్లాగే అంగన్వాడి స్కూల్ వన్ ప్రైమరీ స్కూల్ పరిశీలించి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగిరి మండలం తాజా మాజీ ఎంపీపీ దేవక్క కొమురయ్య గౌడ్ బుధవారం పేట మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ కొందరు గ్రామస్తులు కలసి కలెక్టర్ కి మా ఊరికి మినీ హస్పటల్ సాంక్షన్ అయ్యింది కానీ దాని పనులను పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోవడం లేదని, కాంట్రాక్టర్ కూడా రావడం లేదని కలెక్టర్ కు వివరించారు.ఎండాకాలం రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నందున వెంటనే మినీ హస్పటల్ పనులను ప్రారంభించాలని కోరినారు. గ్రామస్తులకు దీనిపై తగు చర్య తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు రామగిరి మండలం తాజా మాజీ, ఎంపీపీ దేవక్క కొమురయ్య గౌడ్, బుధవారం పేట మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ తెలిపారు.



# ప్రణాళిక రూపొందించుకొని లక్ష్యాలను సాధించాలి

## - మండల విద్యాధికారి హరి ప్రసాద్



**ముత్తారం.ఫిబ్రవరి.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలను బుధవారం మండల విద్యాధికారి హరి ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ సమక్షంలో విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, మొబైల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**ముత్తారం.ఫిబ్రవరి.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల హిందూ యువత ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క 395వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి నాయకులు, యువత పాలాభిషేకం చేసి,పూలమాలలు వేశారు.అనంతరం బైక్ లతో గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు,హిందూ యువత మల్లేష్, సారయ్య, అంజిప్రసాద్, హరీష్, నవీన్, క్రాంతి, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిబ్బంది మార్పు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఇన్నిరోజులు ప్రభుత్వ పీఏగా పనిచేసిన మహేందర్ మాతృసంస్థ రెవిన్యూ శాఖకు పదోన్నతిపై ఆర్ఐగా వెళ్లగా, అదే శాఖలో ఆర్ఐగా పనిచేస్తున్న డి. సాయి కృష్ణ బుదవారం ఎమ్మెల్యేకు ప్రభుత్వ పీఏ గా బదిలీపై వచ్చారు. అలాగే ఎమ్మెల్యేకు ఇప్పటివరకు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేస్తున్న పలకల శ్రీనివాస్ రెడ్డిని తొలగించారని.ఇకనుండి ఎమ్మెల్యే కవ్వంపల్లికి ప్రభుత్వ పీఏ గా డి.సాయికృష్ణ, ప్రైవేట్ పీఏ గా ఎ.వెంకటరమణారెడ్డి వ్యవహరిస్తారని క్యాంపు కార్యాలయం నుండి బుదవారం ప్రకటన వెలువడింది.

# మృత్యువుతో పోరాడి కన్ను మూసిన డేగ నరేష్

## - ఆత్మహత్యాయత్నం చేసిన కాంట్రాక్ట్ డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 19:** సింగరేణి ఏరియా అర్జీ-త్రీ పరిధిలోని ఓసీపీ-టు లో ఓబీ పనులు నిర్వహించే సీ-5 కంపెనీలో కాంట్రాక్ట్ డ్రైవర్ గా పనిచేస్తూ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ డేగ నరేష్ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పని ఒత్తిడి మూలంగా ఈ నెల 12న ఆన్ డ్యూటీలో బలవన్మారణానికి పాల్పడగా తోటి కార్మికులు గమనించి అధికారులకు సమాచారం అందించడంతో అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఓడిపోయి కన్నుమూశాడు. నష్టపరిహారం కోసం కంపెనీతో చర్చలు సాగుతుండగా అతని మరణాన్ని కూడా ఆక్సిడెంట్ లా భావించి గతంలో చెల్లించిన విధంగా పరిహారం చెల్లించాలని లద్నాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందరిగి రవీంద్రచారి అద్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ నాయకులు, కార్యకర్తలంతా కలిసికట్టుగా కృషి చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని, పార్లమెంట్ ఎన్నికల్లో అలసత్వం ప్రదర్శించడం వల్ల నియోజకవర్గంలో మెజార్టీ సాధించుకోలేక పోయామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదని స్పష్టం చేస్తూ విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే కాక ఎంతోమంతి నిరుపేద విద్యార్థుల చదువులకు సాయపడుతున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఇందుకు కోసం పట్టభద్రుల ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ పట్టు సడలకుండా గట్టి ప్రయత్నాలు చేయాలని కోరుతూ సామాజిక మాధ్యమాల్లో కొందరు కాంగ్రెస్ అభ్యర్థిపై తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారని, అలాంటి వారిని తిప్పికొడుతూ ప్రజలను జాగృతపర్చాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి శ్రీనివాస్ యాదవ్, నాయకులు బోళ్ళ మురళీధర్,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం అశోక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోండ్ర సురేశ్, పార్టీ నాయకులు రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, ఇర్ఫాన్, ఎర్రల కవిత, బుర్ర శ్రీధర్, దుద్దెనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం కుమార్, గొల్లెన కొమురయ్య వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, బూత్, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించడం లేదు...

## - ఇవి గాంధి భవన్ ఎన్నికల లేక భారతీయ ఎన్నికల కమిషన్ నిర్వహించే ఎన్నికలా

## - మాజీ మేయర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి19(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్‌లోని తారక హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ మేము ముందు నుంచే చెప్పుతూనే ఉన్నామని,ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ నా పై అక్రమంగా కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు.నామినేషన్ సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై ఇంకా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా మార్పులు చేసి అన్యాయం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని, ఎమ్మెల్సీ ఓటరు వివరాలు బహిర్గతం చేస్తున్నారని పూర్తి ఆధారాలతో బట్టబయలు చేసిన, కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటరు వివరాలను బహిర్గతం చేసే విన్ఆర్ ఎమ్మెల్సీ కామ్ అనధికార వెబ్‌సైట్‌పై భారత ఎన్నికల సంఘం కు సర్దార్ రవీందర్ సింగ్ ఫిర్యాదు చేశారు.భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 21 ప్రకారం గోప్యతా చట్టాలు మరియు ఎన్నికల డేటా భద్రతను తీవ్రంగా ఉల్లంఘించడాన్ని వెబ్‌సైట్, వారి పేరు మొబైల్ నంబర్‌ని ఉపయోగించి గ్రాడ్యుయేట్ ఓటరు వివరాలను వెతకడానికి వినియోగదారులను చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు.ఈ వెబ్‌సైట్ ఎన్నికల సంఘం రికార్డుల నుండి అనధికారిక డేటాను ఉపయోగిస్తున్నట్లు కనిపిస్తున్నందున ఈ వెబ్‌సైట్ అనేక రకాల ఆందోళనలు మరియు ప్రమాదాలను పెంచుతుందని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న పూర్తి ఓటరు వివరాలు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వెబ్సైట్ లో ఏలా పొందుపరచారని ప్రశ్నించారు. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ రాజ్యాంగ నిబంధలను పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటరు జాబితా ను అధికారులు ఏ విధంగా అనధికార వెబ్సైట్‌కు అందించారో వివరించాలని ధ్వజమెత్తారు. ఇది సున్నితమైన ఓటరు వివరాలను బహిర్గతం చేస్తుంది, గుర్తింపు చౌర్యం, ఎన్నికల మోసం, రాజకీయ ప్రయోజనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదానికి దారి తీస్తుందని మండిపడ్డారు.ఈ వెబ్‌సైట్ మహిళా ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని వారి వయస్సు, మొబైల్ నంబర్, చిరునామా వృత్తితో పాటు తప్పుడు వ్యక్తుల చేతిలోకి వస్తే విషాదకరమైన పరిణామాలను కలిగి ఉంటుంది, వెబ్‌సైట్ ఈసిఐ లేదా సిఈఓ తెలంగాణ నుండి ఎటువంటి అధికారిక ప్రమాణీకరణ లేదా అధికారాన్ని పేర్కొనలేదని అన్నారు. ఇది డేటా ఉల్లంఘనలు మరియు సైబర్ మోసాల యొక్క భారీ ప్రమాదం, ఇది తెలంగాణలోని వేలాది మంది ఓటర్లను ప్రభావితం చేస్తుంది.ఇలా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోతే ఎన్నికల ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ఇష్టమొచ్చినట్లు ఏకగ్రీవంగా ఎన్నిక చేయండి అంటూ మండి పడ్డారు.ఇవి గాంధి భవన్ ఎన్నికల లేక భారతీయ ఎన్నికల కమిషన్ నిర్వహించే ఎన్నికల అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారుల ప్రమేయం వల్లే ఓటరు జాబితా వివరాలు లిక్ అయ్యిందని ప్రశ్నించారు. లంచం తీసుకొని వ్యవహిస్తున్న అధికారులు గాంధి భవన్ లో కుర్చీ వేసుకొని కూర్చొని ఎన్నికల జరపండి అంటూ మండిపడ్డారు. ఇలాంటి అక్రమాలు , అన్యాయాలు చేసేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు.ఎన్ని సార్లు కేసులు పెట్టిన ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఎన్నికల కమిషనర్ అధికారిని వెంటనే మార్చాలని కోరారు. వెబ్ సైట్ యొక్క చట్టబద్ధతను పరిశోధించండి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని అన్నారు. వెబ్‌సైట్ చట్టవిరుద్ధంగా ఓటరు డేటాను యాక్సెస్ చేసి షేర్ చేస్తుంటే దాన్ని షట్ డౌన్ చేయండి లేదా బ్లాక్ చేయండినీ అన్నారు. వ్యక్తిగత సమాచారానికి అనధికారిక యాక్సెస్ కోసం ఐటి చట్టం, 2000 కింద కేసు నమోదు చేయలని డిమాండ్ చేశారు.ఓటర్ల గోప్యతను కాపాడేందుకు మరియు ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై సత్వర విచారణ జరిపించి క్రిమినల్ కేసులు పెట్టాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు సుంకె దేవకిషన్, మురళీ, లింగంపల్లి నాగరాజు, శరత్ చందర్ రావు, వినయ్, రాజ్ కుమార్, వేముల సందీప్, రమేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# జాజుల శ్రీనివాస్ తన సామాజిక వర్గం అభ్యర్థినే గెలిపించాలని కోరడం విడ్డూరంగా ఉంది

## - గుంజపడుగు హరిప్రసాద్ బిసి కుల సంఘాల ఐక్యవేదిక, రాష్ట్ర అధ్యక్షుడు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 19(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ లో జాజుల శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశంలో పట్టబదులు నియోజకవర్గ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ను గెలిపించాలని కోరడం బీసీ సంఘం నాయకునిగా జాజులకు తగదని బీసీ అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ తన సామాజిక వర్గానికి చెందిన ఒకే వ్యక్తి పేరు చెప్పి గెలిపించాలని కోరడం మిగిలిన బిసి అభ్యర్థులను అవమాన పరచడమే అవుతుంది.బిసి ఉద్యమాలు నడిపే జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ నాయకుడుగా చెప్పుకుని కేవలం ఒక సామాజిక వర్గానికే పరిమితమై పనిచేయడం బీసీ వాదాన్ని తలకెత్తుకోవడం చిత్రంగా ఉందని వారు అన్నారు. ప్రసన్న హరికృష్ణకు మధ్యలో జాజుల శ్రీనివాస్ గౌడ్ కు జరిగిన ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాల్సిన అహాబ్ హక్కులు వసరం ఉంది. పట్టభద్రుల నియోజకవరాని నోటిఫికేషన్ వచ్చిననుండి కేవలం ప్రసన్న హరికృష్ణ కోసమే జాజుల ఇక్కడికి రావడం సమావేశాలు పెట్టడం వారికి మద్దతు ఇవ్వాలని కోరడం మరియు బీసీ ఉద్యమ నేతకు వారు ప్రసన్న హరికృష్ణకు ఓటు వేయాలని కోరడంలో వారికి ప్రసన్న హరికృష్ణకు జరిగిన ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.తన ఉద్యోగ జీవితంలో 18 సంవత్సరాలు చదువు చెప్పాల్సిన కాలేజీ పిల్లలను గాలికి వదిలేసి తన సొంత ఎజెండాను అమలు చేసి తన దృష్టి అంత పుస్తకాల రచన మీదనే పెట్టి కోట్ల రూపాయలు దండుకొని ఈరోజు వారు ఎమ్మెల్సీ ఎలక్షన్ లోకి రావడం ప్రజలు అన్నీ కూడ గమనిస్తున్నారు.వారు అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించుకొని రాజకీయాలకు వచ్చి ప్రజాసేవ చేస్తామంటే నమ్మడానికి బిసి అమాయకులు కదాని వారిని ఉద్యోగంలో ఉన్న కాలం వారు ఎక్కడ బిసి ఉద్యమంలో పాల్గొనలేదు. తెలంగాణ ఉద్యమంలో కనీసం జై తెలంగాణ అని నినాదం చేసిన సందర్భం కూడ లేదు. అదేవిధంగా పేద విద్యార్థుల కోసం వారు చేసిన కృషి కూడ ఏమీ లేదు.ఎందుకు హరికృష్ణకు ఓట్లేసి గెలిపించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ చెప్పాల్సిన అవసరం ఉంది. జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర సంఘంగా ఒక అభ్యర్థికి మద్దతు పలుకుతే వారి ఆధ్వర్యంలో నడిచే జిల్లా కమిటీలు బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నారు.వారిలోనే ఐక్యత లేదు వారి రాష్ట్ర సంఘానికి ఒక పద్ధతి జిల్లా సంఘానికి మరోక వైఖరిని చూస్తే ప్రజలకు పట్టభద్రులకు అనేక అనుమానాలు కలుగుతున్నాయి జాజులకు హరికృష్ణ కు ఎలాంటి ఒప్పందం జరిగిందో ఆ ఒప్పందాన్ని బయట పెట్టాల్సిన అవసరం ఉంది.బీసీలందరూ కూడ అప్రమత్తంగా ఉండి ఇలాంటి బీసీలలో చీలిక తెచ్చి కుట్రలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని బీసీ సమాజాన్ని కోరుతున్నాను అని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పొన్నం అనీల్ గౌడ్, తూల భాస్కర్ రావు, గొట్టం మహేష్, గర్శకుర్తి విధ్యనగర్, భారతం అఖిల్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ద్విచక్రవాహన దుకాణా సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**గన్నేరువరం(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విహార్ విద్యుత్ ద్విచక్రవాహన దుకాణా సముదాయాన్ని బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాలకు ప్రత్యామ్నాయంగా విద్యుత్ వాహనాలవైపు ప్రజలు మొగ్గు చూపుతుండడంతో రోజురోజుకు విద్యుత్ వాహనాలకు డిమాండ్ పెరుగుతోందని దీనికి అనుగుణంగా తయారీ సంస్థలు కొత్త పీచర్లతో అనేక రకాలను మార్కెట్ లోకి ప్రవేశపెడుతున్నాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రస్తావించారు అనంతరం మండలంలోని గునుకుల కొండాపూర్‌లో ఇటీవల గుండెపోటుతో మరణించిన సుధగోని కిష్టస్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో విహార్ షోరూమ్ యజమాని బుర్ర శ్రీధర్, గన్నేరువరం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు పులి కృష్ణ, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, అనంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మాతంగి అనిల్,నాయకులు బొడ్డు సునిల్, దొగ్గని ప్రదీప్,నల్ల చంద్రారెడ్డి, తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర పనులు చేస్తూ పోలీసుల పేరు వాడితే కేసు నమోదే

## - ఇల్లంతకుంట ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్

**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని రక్షకభట నిలయంలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా కందికట్కూరు వాట్సాప్ గ్రూప్ లో పోస్టులు పెడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చిల్లరగా వ్యవహరించడమే కాక తనకు పోలీస్ అధికారులతో పరిచయాలున్నాయని అసత్య ప్రచారం చేస్తున్న కందికట్కూర్ కు చెందిన తాళ్ళపల్లి శశిదర్ గౌడ్ అనే వ్యక్తిపై బుదవారం కేసు నమోదు చేసినట్లు తెలుపుతూ ఎవరైనా సోషల్ మీడియా లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతూ పోలీస్ అధికారుల పేరు వాడుకుంటూ దుష్ప్రచారాలకు పాల్పడినట్లైతే వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లంతకుంట ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ వెల్లడించారు.

# కేశనపల్లి గ్రామాన్ని సందర్శించిన డిఎల్పివో సతీష్





**ముత్తారం.ఫిబ్రవరి.19.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా కొనసాగుతున్నాయని డిఎల్పివో సతీష్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులను,వైకుంఠ ధామం,హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడి సెంటర్,నర్సరీలను,జిపి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి 10 రోజులకు ఒక్కసారి త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని అన్నారు.గ్రామాల్లో దోమల బెడద లేకుండా ఫాగింగ్ చేస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ నెల 25 లోపు గ్రామాల్లో 100 శాతం పన్నులు వసూలు చేయాలని సెక్రటరీ రాజేందర్ కు తెలిపారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు తగిన సలహాలు,సూచనలు చేశారు.

# పట్టభద్రుల పూర్తి మద్దతు.... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకే...






**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి19(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి కామారెడ్డి జిల్లాలో పర్యటించి గెలుపు దిశగా ప్రచారాన్ని నిర్వహించారు అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాడుతానని పరిష్కారానికి కృషి అన్నారు. గత 20 సంవత్సరాల నుండి ప్రవేట్ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పోరాటం చేస్తూ వాటిని సాధించినటువంటి ఘనత యాదగిరి శేఖర్ రావు ది అని అన్నారు కామారెడ్డి జిల్లాలో ప్రచారంలో భాగంగా పలు ప్రైవేట్ పాఠశాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఇప్పటికే నిర్వహించిన పలు సంస్థల సర్వేల్లో యాదగిరి శేఖర్ రావు కి అనుకూలంగా ఉన్నాయని అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు కామారెడ్డి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లికి టియుడబ్ల్యూజే - ఐజేయు2025 డైరీని అందించిన జర్నలిస్ట్ సిరిసిల్ల అనిల్ కుమార్



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ – ఐజేయూ 2025 డైరీని యూనియన్ జిల్లా ఈసీ సభ్యులు సిరిసిల్ల అనీల్ కుమార్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ .....నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేశ్,ప్రధాన కార్యదర్శి బొట్టు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగెల్లి ఆంజనేయులు, సీనియర్ విలేఖరులు నల్ల వెంకటేష్,కోరేపు అనిల్,లంక స్వామి,బొమ్మిడి విజయ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, డీసీసీ కార్యాలయ ఇన్చార్జి గోపు మల్లారెడ్డి, బెజ్జంకి మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,సీనియర్ నాయకులు ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు..

# విశ్వజి



## వడదెబ్బ నుండి కాపాడుకునే సూపర్ డ్రింక్స్ ఇవే


వేసవికాలంలో ఎండలు మండుతున్నాయి. గతానికి భిన్నంగా ఈసారి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో అత్యధికంగా 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి అంటే అతిశయోక్తి కాదేమో. మే నెల ఆరంభంలోనే ఇలా ఉంటే ముందు ముందు మరెంత దారుణ పరిస్థితి ఉంటుందో అన్న ఆందోళన నెలకొంది. ఎండల తీవ్రత.. వడదెబ్బ ప్రమాదం.. ఎండల తీవ్రత మాత్రమే కాదు అనేక జిల్లాలలో తీవ్ర వడగాలుల ప్రమాదం కూడా ప్రధానంగా కనిపిస్తుంది. తెలుగు రాష్ట్రాలలో చాలామంది వడదెబ్బ బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. పదుల సంఖ్యలో జనాలు మృత్యువాత పడుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాపాడుకోవడానికి, ఎండగా ఉన్న సమయాలలో బయటకు వెళ్లకుండా ఉంటే మంచిది. అంతేకాకుండా కొన్ని రకాల పానీయాలు కూడా మనలను వడదెబ్బ నుండి కాపాడతాయి అవేమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. హీట్ స్ట్రోక్ నుండి కాపాడే పానీయాలలో నిమ్మరసం ముఖ్యం.. వడదెబ్బ వల్ల శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుంది. ఈ సమస్యను నివారించడం కోసం శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడం చాలా ముఖ్యం. విటమిన్ సి గుణాలు పుష్కలంగా ఉండే నిమ్మరసం వడదెబ్బను నివారించడానికి చాలా బాగా పనిచేస్తుంది. ఇది మన శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడమే కాకుండా, హీట్ స్ట్రోక్ నుండి మనల్ని కాపాడుతుంది. ఇవి తాగితే హీట్ స్ట్రోక్ నుండి ఉపశమనం.. ఇక ఎండాకాలంలో వడదెబ్బ నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి కొబ్బరి నీళ్లు కూడా ఒక అద్భుతమైన పానీయం. కొబ్బరి నీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ హీట్ స్ట్రోక్ సమస్యను నివారిస్తాయి. పెరుగుతో చేసే లస్సీ, అలాగే మజ్జిగ మనల్ని హీట్ స్ట్రోక్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే పోషకాలు మనకు ఎంతో బాగా ఉపయోగపడతాయి. ఉల్లి, మామిడి తోనూ హీట్ స్ట్రోక్ నివారణ.. వడదెబ్బ సమస్యను నివారించడంలో ఉల్లిపాయ చాలా మేలు చేస్తుంది. ఉల్లి రసంలో కాస్త తేనె కలుపుకొని తాగితే వడదెబ్బ నుండి ఉపశమనం కలుగుతుంది. ఇక పచ్చి మామిడికాయ తో తయారు చేసిన జ్యూస్ తాగడం వల్ల శరీరానికి శక్తి మరియు ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. హీట్ స్ట్రోక్ సమస్యతో బాధపడేవారు పచ్చి మామిడికాయ తో తయారు చేసిన జ్యూస్ ను తాగడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

## అమ్మ చెప్పిన మాటే.. ఇప్పుడీ స్థాయికి!



ప్రీతిక మెహతాను వరల్డ్ ఎకనామిక్ ఫోరం 'గ్లోబల్ షార్పర్'గా గుర్తించింది. చండీగఢ్‌కు చెందిన ప్రీతిక బహుముఖ ప్రజ్ఞాశాలి. గణిత మేధావి, డేటా సైంటిస్ట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌పర్ట్‌గా పేరు తెచ్చుకున్న ప్రీతిక 'బటర్‌నట్ ఏఐ'తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా రాణిస్తోంది. మరోవైపు మోటివేషనల్ స్పీకర్‌గా ఎంతోమందికి ధైర్యాన్ని ఇస్తోంది. మార్గనిర్దేశం చేస్తోంది. లెక్కలు అంటే చాలామంది పిల్లలకు భయం. అయితే చిన్నప్పటి నుంచి ప్రీతికకు లెక్కలు అంటే చెప్పలేనంత ఇష్టం. బొమ్మలు వేయడం అంటే కూడా ఇష్టం. పద్నాలుగు సంవత్సరాల వయసులో కోడింగ్ నేర్చుకోవడం మొదలుపెట్టింది. ఒక ప్రొడక్ట్ స్టార్టప్‌లో తొలి ఉద్యోగం చేస్తున్నప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఆసక్తి పెరిగింది. దాంతో ఉద్యోగాన్ని వదులుకొని న్యూయార్క్‌లోని స్టేట్ యూనివర్శిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మాస్టర్స్ చేసింది. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు ఖర్చుల కోసం ఒక రెస్టారెంట్‌లో పనిచేసేది. గ్రాడ్యుయేషన్ సెర్మనీకి ప్రీతిక తల్లి అమెరికాకు వచ్చింది. తల్లిని తన ప్రొఫెసర్‌కు పరిచయం చేసింది. 'మీ అమ్మాయి బ్రైట్ స్టూడెంట్. క్లాస్‌రూమ్‌లో లోతైన ప్రశ్నలు అడిగేది. మీ కూతురికి మంచి భవిష్యత్ ఉంది' అంటూ ఆ ప్రొఫెసర్ ప్రీతికపై ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రొఫెసర్ మాటలు విన్న తరువాత ప్రీతికకు తన మీద ఉన్న నమ్మకం రెట్టింపు అయింది. 'యస్. నేను సాధించగలను' అనుకుంది. బోస్టన్‌లోని 'బాంక్ ఆఫ్ అమెరికా'లో పనిచేసే అవకాశం ప్రీతికకు వచ్చింది. అయితే సొంతంగా ఏదైనా సాధించాలనే లక్ష్యంతో అధిక వేతనంతో కూడిన ఉద్యోగానికి రాజీనామా చేసింది. ప్రీతిక నిర్ణయం కుటుంబ సభ్యులతో సహా చాలామందికి నచ్చలేదు. 'బ్యాంక్ ఆఫ్ అమెరికాలో ఉద్యోగ జీవితం బాగున్నప్పటికీ నాలో ఉన్న అన్ని టాలెంట్స్‌ను ఉపయోగించుకునే అవకాశం దొరకలేదు' అంటూ గతాన్ని గుర్తు చేసుకుంటుంది ప్రీతిక. అమెరికా నుంచి వచ్చిన తరువాత పిల్లలకు కోడింగ్ నేర్పించడానికి 'కిడ్డీకోడర్స్'ను స్టార్ట్ చేసి పన్నెండు దేశాలకు వెళ్లింది. ఆ తరువాత సాక్‌సోహా.కామ్‌తో మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.'మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలో మంచి అవకాశాలు ఉన్నాయని రిసెర్చ్ ద్వారా తెలుసుకున్నాను. ఈ స్పేస్‌లో గ్లోబల్ స్టార్టప్ నిర్మించవచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సాక్‌సోహా మొదలు పెట్టాను' అంటుంది ప్రీతిక.తనకు పట్టు ఉన్న డేటా, ఏఐ సబ్జెక్ట్‌లతో కస్టమర్‌ల వ్యక్తిగత అనుభవాలతో కంపెనీని బిల్డ్ చేసింది. యూఎస్‌లో చదువుకునే రోజుల్లోపార్ట్‌టైమ్ ఉద్యోగిగా ఒక ఇటాలియన్ రెస్టారెంట్‌లో పనిచేసింది. అది కస్టమర్%-%ఫేసింగ్ జాబ్ కావడం వల్ల ఎన్నో విషయాలపై అవగాహన వచ్చింది. ఆ జ్ఞానం 'సాక్‌సోహా'కు ఉపయోగపడింది. డైరెక్ట్%-%టు%-%కన్స్యూమర్ ఫ్యాషన్ బ్రాండ్ 'సాక్‌సోహా' తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా విజయకేతనం ఎగరేసింది ప్రీతిక. 'మనపై మనకు ఉన్న నమ్మకమే శక్తి. దానితో ఎన్ని విజయాలైనా సాధించవచ్చు' అంటుంది ప్రీతిక మెహతా. మార్గనిర్దేశం..'ఉన్నత స్థానానికి చేరుకున్న మహిళలకు తమ స్థాయిని కా?డుకోవడానికి రెట్టింపు కష్టపడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో లక్ష్యసాధనకు సంబంధించి అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి వారికి సమయం దొరకదు' అంటున్న ప్రీతిక ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికి లక్ష్యసాధన విషయంలో అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి ఎన్నో సమావేశాల్లోపాల్గొంది. ఎంటర్‌ప్రెన్యూర్‌గానే కాదు మోటివేషనల్ స్పీకర్‌గా కూడా మంచి పేరు తెచ్చుకుంది. 'థింక్. లెర్న్. డిసైడ్ విత్ యువర్ ఓన్ హెడ్ అండ్ హార్ట్' అనేది ఎన్నో సమావేశాలలో ప్రీతిక నుంచి వినిపించే మాట.అమ్మ చెప్పిన మాట..చదువుకునే రోజుల్లో ఎందరో విజేతల కథలు నాకు స్ఫూర్తి ఇచ్చాయి. అదే సమయంలో 'ప్రతి రంగంలో పురుషులతో పోల్చితే మహిళా విజేతలు ఎందుకు తక్కువగా ఉన్నారు?' అని ఆలోచించేదాన్ని. ఈ ఆలోచనలతోనే నా వంతుగా ఏదైనా సాధించాలనే పట్టుదల పెరిగింది. చిన్నప్పుడు స్కూల్ మార్చమని ఇంట్లో గొడవ చేశాను. దీనికి కారణం క్లాసులో 80 మంది స్టూడెంట్స్ ఉండడం. 'ఇంత మంది మధ్య నేను టాపర్‌గా ఎలా ఉండగలను' అన్నాను.'ఇరవైమందిలో ఎలాగైతే టాపర్‌గా నిలిచావో 80 మందిలో కూడా టాపర్‌గా నిలవాలి' అని అమ్మ చెప్పింది. వందమందిలో రాణించగలిగినప్పుడు వెయ్యిమందిలో కూడా రాణించగలం అనే సత్యం బోధపడింది. మనలో సామర్థ్యం ఉన్నప్పుడు సంఖ్య ముఖ్యం కాదు. ఒకవైపు భవిష్యత్ లక్ష్యాలు. మరోవైపు ఇరుగు పొరుగు వారి సూటిపోటి మాటలు. 'ఈ డ్రెస్‌తో బయటికి వెళతావా?' 'అబ్బాయిలా పొడుగ్గా పెరుగుతున్నావేమిటి?'... ఇలాంటి నాన్‌సెన్స్ మైండ్‌సెట్ కామెంట్స్ చిరాకు కలిగించేవి కానీ నా భవిష్యత్ లక్ష్యాలను నీరుగార్చలేకపోయాయి. మన దేశంలోనే కాదు అమెరికాలోనూ వృత్తిజీవితంలో లింగవివక్షతను ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి వాటికి చిన్నబుచ్చుకోకుండా టాలెంట్‌తోనే సమాధానం చెప్పాను.

## రైజింగ్ స్టార్: 16 ఏళ్లకే రూ.100 కోట్ల ఏఐ స్టార్టప్




పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు టెక్ పరిశ్రమలోకి తన ఘనతను చాటుకుందో 16 ఏళ్ల బాలిక. డెల్వ్.ఏఐ స్టార్టప్‌తో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. రూ.100 కోట్ల విలువతో సక్సెస్ రూల్స్‌ను తిరగరాసింది ఈ యువ పారిశ్రామిక వేత్త. ఈ సంస్థ పరిశోధన కోసం డేటా వెలికితీతకు సంబందించిన సేవలను అందిస్తుంది. ఇప్పుడు తన సంస్థలో పది మందికి ఉపాధి కల్పిస్తోంది. ప్రాంజలి అవస్థి 2022లోని ప్రారంభించింది. ఈ స్టార్టప్ ఇప్పటికే రూ.100 కోట్ల (12 మిలియన్ల డాలర్లు) విలువను కలిగి ఉంది. డెల్వ్.ఏఐ లింక్డ్ఇన్ ప్రొఫైల్ ఇప్పటికే 10 మంది ప్రత్యేక నిపుణుల బృందాన్ని కలిగి ఉండటం విశేషం. పాఠశాలల్లో కంప్యూటర్ సైన్స్ విద్యను ప్రోత్సహించడం ద్వారా ఆమె తండ్రి అవస్థి ఉన్నతికి పునాది వేశారు. ఈ ప్రోత్సాహంతోనే ఆమెను కేవలం ఏడు సంవత్సరాల వయస్సులో కోడింగ్ ప్రారంభించింది. ఆమెకు 11 ఏళు ్లన్నపుడు కుటుంబం భారతదేశం నుంచి ఫ్లోరిడాకు మారింది. 13 ఏళ్ల వయసులో ఫ్లోరిడా ఇంటర్నేషనల్ యూనివర్శిటీకి చెందిన రీసెర్చ్ ల్యాబ్స్‌లో ఆమె ఇంటర్న్‌షిప్ ద్వారా వ్యాపార ప్రపంచంలోకి ఆమె ప్రవేశించింది. ఇంటర్న్‌షిప్ సమయంలో, కోవిడ్ మహమ్మారి కారణంగా వర్చువల్ హైస్కూల్‌లో చదువుతున్నప్పుడు ప్రాంజలి మెషిన్ లెర్నింగ్ ప్రాజెక్టలలోకి ప్రవేశించింది. ఓపెన్ బీటా విడుద లైన క్రమంలోనే ఈ వెంచర్ కూడా మొదలైంది. హైస్కూల్ విద్యార్థిని లూసీ గువో, బ్యాకెండ్ క్యాపిటల్‌కు చెందిన దేవ్ ఫాంటెనోట్ నాయకత్వంలో మియామిలో స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లోకి అడుగుపెట్టింది. తరువాత ఆన్ డెక్, విలేజ్ గ్లోబల్ నుంచి పెట్టుబడులను పొందడంలో యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ అవస్థికి సహాయపడింది. ఆ తర్వాత ఆమె వ్యాపార ప్రయాణం ప్రారంభమైంది. ప్రాంజలి అవస్తి తన కంపెనీని జనవరి 2022లో స్థాపించింది. దాదాపు రూ3.7 కోట్లతో ప్రారంభ నిధులను సేకరించింది. కేవలం ఒక ఏడాదిలోనే రూ100 కోట్లకు చేరింది.

## బరువు తగ్గాలని రైస్‌కి దూరంగా ఉంటున్నారా? ఫిట్‌నెస్ కోచ్ ఏమంటున్నారంటే..

బరువు తగ్గేందుకు రకరకాల డైట్‌లు ఫాలో అవుతాం. ముఖ్యంగా రైస్‌ని దూరంగా ఉంచుతారు. ఎక్కువగా పండ్లు, చిరుధాన్యాల మీద ఆధారపడుతుంటారు. ఒక్కోసారి నచ్చిన కూర ఉన్న కూడా బరువు విషయం గుర్తించి భారంగా దూరం పెట్టేస్తాం రైస్‌ని. ఇంతకి రైస్ వల్లే బరువు పెరిగిపోతామా? దీనిపై ఫిట్‌నెస్ కోచ్‌లు ఏమంటున్నారంటే.. చాలామంది బరువు విషయంలో చాలా అపోహలు ఉన్నాయి. అ?న్నంతో బరువు ముడిపడి ఉందని నమ్ముతుంటారు. అందువల్ల అన్నం తినడం తగ్గించేస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గే యత్నంలో అన్నంకి దూరంగా ఉంటారు. అయితే ఇది ఎంతమాత్ర నిజం కాదని తేల్చి చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. బరువు తగ్గడంలో రైస్‌ని హాయిగా తింటూనే ఎలా నియంత్రించవచ్చో వివరించారు. ఎలాంటి చింత లేకుండా హాయిగా రైస్‌ని ఆస్వాదిస్తూ తినొచ్చని చెబుతున్నారు. అందుకోసం చేయాల్సింది ఏంటో వెల్లడించారు. భోజనం తినడానికి కనీసం 10 నుంచి 12 నిమిషాల ముందు ఒక గ్లాస్ నీటిని హాయిగా తీసుకోండి. తర్వాత మంచి సలాడ్ కొద్దిగా తీసుకోండి. ఆ తర్వాత నచ్చిన భోజనం హాయిగా తినండి. ప్రతి ముద్దను ఆస్వాదిస్తూ తినండి. అలాగే పెరుగు అన్నం కూడా స్కిప్ చెయ్యొద్దు మంచిగా లాగించేయండని చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. అంతేగాదు అన్నం తినడం వల్ల మధుమేహం రాదని, కేవలం అతిగా తినటం వల్ల వస్తుందని చెప్పారు.

# మార్కెట్

## ఎన్ఎస్ఈ విలువ రూ.4.7 లక్షల కోట్లు

### గత ఏడాది 201 శాతం వృద్ధి

ముంబై, ఫిబ్రవరి 18: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) విలువ రూ.4.7 లక్షల కోట్లకు చేరిందని ఓ తాజా నివేదిక పేర్కొన్నది. దేశంలోని అతిపెద్ద ఈక్విటీ మార్కెట్ వేదికల్లో ఒకటైన ఎన్ఎస్ఈ.. త్వరలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారతీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన, నమోదుకాని 500 భారీ సంస్థలతో బర్గండి ప్రైవేట్ హురున్ ఇండియా 2024కుగాను ఓ జాబితాను తీసుకొచ్చింది. ఇందులో గత ఏడాది ఎన్ఎస్ఈ విలువ ఏకంగా 201 శాతం పుంజుకున్నట్టు తేలింది. ఇక దేశంలో అత్యంత విలువైన కంపెనీల్లో ఎన్ఎస్ఈ 10వ స్థానంలో ఉన్నది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఎన్ఎస్ఈ స్థూల ఆదాయం 28 శాతం పుంజుకొని రూ.16,352 కోట్లుగా నమోదైంది. పన్ను అనంతర లాభం 51 శాతం ఎగిసి రూ.8,306 కోట్లుగా ఉన్నది. కాగా, ఇటీవలే లిస్టింగ్ ప్రక్రియను మొదలుపెట్టిన ఎన్ఎస్ఈ.. మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి దరఖాస్తు చేసుకున్నది. పబ్లిక్ ఇష్యూలో 10 శాతం వాటాలను విక్రయించే వీలున్నట్టు అంచనా. రిలయన్స్ టాప్.. రూ.17.5 లక్షల కోట్ల విలువతో ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) హురున్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నది. రూ.16.1 లక్షల కోట్లతో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రెండో స్థానంలో ఉండగా, 30 శాతం వృద్ధిని సాధించినట్టు హురున్ పేర్కొన్నది. గ్రూప్‌లవారీగా చూస్తే.. టాటా గ్రూప్ విలువ 37 శాతం వృద్ధితో రూ.32.27 లక్షల కోట్లుగా ఉన్నది. రిలయన్స్ గ్రూప్ రూ.19.71 లక్షల కోట్లుగా ఉంటే.. గౌతమ్ అదానీ గ్రూప్ విలువ రూ.13.40 లక్షల కోట్లుగా తేలింది. ఇక ఈసారి జాబితాలో చోటు దక్కించుకున్న 500 కంపెనీల్లో ప్రతీదాని విలువ బిలియన్ డాలర్లపైనే. ఈ మొత్తం కంపెనీల వాల్యూ కూడా 3.8 ట్రిలియన్ డాలర్లను తాకింది. రెవిన్యూ ట్రిలియన్ డాలర్లుగా ఉంటే.. లాభం రూ.8 లక్షల కోట్లుగా ఉన్నది. పన్నులు రూ.2.2 లక్షల కోట్లుగా ఉండగా.. ఉద్యోగులు 85 లక్షల మంది ఉన్నారు.

## భారత్‌లోకి టెస్లా ఎంట్రీ..!




అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, టెస్లా సీఈవో ఎలాన్ మధ్య ఇటీవల సమావేశమైన విషయం తెలిసిందే. ఈ భేటీ తర్వాత కంపెనీ కీలకమైన చర్యలు తీసుకుందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రధానితో భేటీ తర్వాతి రోజే టెస్లా భారత్‌లో ఉద్యోగులను నియమించుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు పలు నివేదికలు తెలిపాయి. టెస్లా కంపెనీ భారత్‌లోని పలు నగరాల్లో షోరూమ్‌లను తెరిచేందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం. ఓ నివేదిక ప్రకారం భారత్‌లో తొలి రెండు షోరూమ్‌లను దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబయి నగరాలను ఎంపిక చేసినట్లు నివేదిక పేర్కొంది. గతేడాది కాలం నుంచి టెస్లా భారత్‌లో షోరూం కోసం స్థలాలను పరిశీలించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆటో మార్కెట్‌లో ప్రవేశించేందుకు తాజాగా ప్రయత్నాలను మరోసారి ముమ్మరం చేసింది. వాస్తవానికి గతంలో దిగుమతి సుంకాల నేపథ్యంలో భారత్‌లో ఎంట్రీ ప్రణాళికలను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. టెస్లా తొలి షోరూమ్‌ను ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఏరోసిటీ ప్రాంతంలో ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు నివేదిక పేర్కొంది. ప్రపంచ కంపెనీల హోటల్స్, రిటైల్ షాప్స్, కార్యాలయాలకు దగ్గరగా ఉన్నందున.. టెస్లా ఏరోసిటీనే ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఇక ముంబయిలో టెస్లా తన షోరూమ్‌ను బంద్రా కుర్లా కాంప్లెక్స్ (%దీఖజ%)కు, ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోనే ఉండనున్నది. ఇక ఢిల్లీ, ముంబయి షోరూమ్స్ దాదాపు 5వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండనున్నాయి. షోరూమ్‌ల ప్రారంభ తేదీలు ఖరారు కాలేదని తెలుస్తున్నది. టెస్లా ప్రారంభంలోనే దిగుమతి చేసుకున్న ఎలక్ట్రిక్ కార్లను మాత్రమే విక్రయిస్తుంది. ఆ తర్వాత స్థానికంగా అసెంబ్లీ పాయింట్ లేదంటే.. ప్లాన్‌ను నెలకొల్పే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తున్నది. భారత్‌లో ఎంట్రీ ఇస్తున్న సమయంలో టెస్లా కంపెనీ మోడల్-3, మోడల్-ఎస్, మోడల్-వై వంటి ఫ్లాగ్‌షిప్ మోడల్స్‌ను విక్రయించే అవకాశాలున్నాయి. ఇదిలా ఉండగా.. టెస్లా ఇటీవల భారత్‌లో ఉద్యోగుల నియామకం కోసం ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ లింక్డ్ఇన్‌లో 13 ప్లేసెస్ కోసం కంపెనీ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో కస్టమర్ సర్వీస్, బ్యాక్-ఎండ్ ఆపరేషన్స్, తదితర రోల్స్‌కు సంబంధించి నియామకాలు చేపట్టనున్నది. కస్టమర్ సపోర్ట్ స్పెషలిస్ట్, ఆర్డర్ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, బిజినెస్ ఆపరేషన్స్ అనలిస్ట్, సర్వీస్ మేనేజర్, ఇన్‌సైడ్ సేల్స్ అడ్వైజర్, స్టోర్ మేనేజర్, డెలివరీ ఆపరేషన్స్ స్పెషలిస్ట్, పార్ట్స్ అడ్వైజర్, సర్వీస్ అడ్వైజర్, కస్టమర్ సపోర్ట్ సూపర్‌వైజర్, సర్వీస్ టెక్నీషియన్ తదితర పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానించింది.

## 400 లక్షల కోట్ల దిగువకు..

### క్షీణించిన బీఎస్ఈ సంస్థల విలువ

ముంబై, ఫిబ్రవరి 18: బీఎస్ఈలో లిస్టయిన సంస్థల విలువ రూ.400 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులు తరలించుకుపోతుండటం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మదుపరుల్లో సెంటిమెంట్ నీరుగారింది. దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడంతో మంగళవారం రూ.2,01,032.5 కోట్లు కరిగిపోయి రూ.3,89,31,067.30 కోట్ల(4.58 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది. గతేడాది ఏప్రిల్‌లో తొలిసారిగా రూ.400 లక్షల కోట్ల మార్క్‌ను అధిగమించిన బీఎస్ఈలో లిస్టయిన సంస్థల విలువ 10 నెలల్లో ఈ మైలురాయిని కోల్పోవడం విశేషం. గతేడాది సెప్టెంబర్ 27న చారిత్రక గరిష్ఠ స్థాయి 85,978.25 పాయింట్లను తాకిన బీఎస్ఈ సెన్సెక్స్ ప్రస్తుతం 10,010.86 పాయింట్లు లేదా 11.64 శాతం వాటాను కోల్పోయింది. సూచీలదీ అదేదారి స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఎఫ్ఐఐల పెట్టుబడులు ఉపసంహరణ, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలతో మంగళవారం సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 29.47 పాయింట్లు నష్టపోయి 75,967.39 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ కూడా 14.20 పాయింట్లు కోల్పోయి 22,945.30 వద్ద స్థిరపడింది. మార్కెట్లో ఇండస్‌ఇండ్ బ్యాంక్, మహీంద్రాఅండ్ మహీంద్రా, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, ఐటీసీ, టాటా మోటర్స్, సన్‌ఫార్మా షేర్లు నష్టపోగా..ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా, జొమాటో, పవర్‌గ్రిడ్, కొటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఇండస్ట్రియల్స్ 1.51 శాతం నష్టపోగా, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.19 శాతం, టెలికం 1.06 శాతం, క్యాపిటల్ గూడ్స్, వాహన రంగ షేర్లు నష్టపోయాయి. కానీ, యుటిలిటీ, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఎనర్జీ సూచీలకు మదుపరుల నుంచి మద్దతు లభించింది.

# మిర్చి రైతులను పట్టించుకోని బాబు

**కూటమి ప్రభుత్వంలో రైతుల బతుకు ఆగం**

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో కష్టాలు పడుతున్న రైతులు**

**మా హయాంలో గిట్టుబాటు ధరలతో రైతులను ఆదుకున్నాం**

**పెట్టుబడి సాయం లేదు..సున్నా వడ్డీ రావడం లేదు**

**గుంటూరు మిర్చియార్డును సందర్శించిన జగన్**

**ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మాజీ సిఎం**




గుంటూరు : ఏపీలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని, ఈ దీనస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయింది. దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు మిర్చి రైతులకు సంఘీభావం తెలిపిన ఆయన.. అనంతరం మీడియాతో మాట్లాడారు. గతంతో వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు చేసిన మేలును వివరించిన ఆయన.. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు.మా హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించాం. రూ.21 వేల నుంచి రూ. 27 వేల దాకా వచ్చేది. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచాం. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతే రాజు. కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసింది. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం సాయం ఇవ్వలేదు. రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొంది. గతంలో కల్తీ విత్తనాలు అమ్మితే భయపడేవారు. ఇప్పుడు సర్కారే దగ్గరుండి కల్తీ విత్తనాలు అమ్మిస్తోంది. ప్రైవేటు డీలర్లు 500 ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు లభించడం లేదని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉందన్నారు. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయింది. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోంది. ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ గుంటూరు పర్యటన నేపథ్యంలో భారీగా జనం తరలి వచ్చారు. మిర్చి యార్డ్ బయటకు వచ్చిన వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతుండగా .. సీఎం అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది. దీంతో ఆయన ఏం మాట్లాడుతున్నారో వినిపించకుండా పోయింది. ఆపై పక్కకు వచ్చిన ప్రజల నినాదాల నడుమే మీడియాతో బిగ్గరగా మాట్లాడాల్సి వచ్చింది. ఈ క్రమంలో 'కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదు ' అని వైసిపి అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేదని చెప్పారు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయిందని, దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వలేదనీ, రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొందని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదని జగన్ ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయిందన్నారు. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోందని, ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలని జగన్ అన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైసిపి ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ తెలిపారు.

## ఎపి మిర్చి రైతులను తక్షణమే ఆదుకోండి

**కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సిఎం చంద్రబాబు లేఖ**

**మెరిట్ ప్రకారమే విసిల నియామకం చేపట్టామని వ్యాఖ్య**

అమరావతి : ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు. సాగు వ్యయానికి, విక్రయధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు కోరారు. గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి, ధరలపై వివరాలను సీఎం సమర్పించారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య సరికొత్త అధ్యాయాన్ని సూచిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైస్ ఛాన్సలర్లను పూర్తి మెరిట్ ఆధారంగా నియమించామని తెలిపారు. భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గత పాలనలో రాజకీయ ప్రభావం, లాబీయింగ్‌తో వీసీల నియామక ప్రక్రియ బలహీనపడిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెరిట్ ఆధారిత వ్యవస్థ.. సేవ చేయడానికి అర్హులైన వ్యక్తులను నియమించేలా చేస్తుందన్నారు. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తూనే ఈ విధానం ఇప్పటికే ఫలితాలను అందిస్తోందని సీఎం వెల్లడించారు. మొదటిసారిగా ఎస్టీ మహిళ ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ వైస్ ఛాన్సలర్‌గా నియమితుల య్యారన్నారు. ఇది విద్య, సామాజిక న్యాయానికి గర్వకారణమైన మైలురాయిగా సీఎం పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లందరినీ సీఎం అభినందించారు. విద్య, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో వారి పదవీకాలం విజయవంతం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

## మిర్చి రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారా?

**జగన్ తీరుపై మాజీమంత్రి సోమిరెడ్డి విమర్శలు**

గుంటూరు : జగన్ మిర్చి యార్డుకు వెళ్లడం హాస్యాస్పదంగా ఉందని తెదేపా సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ హయాంలో మిర్చి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయశాఖను మొత్తానికే మూసేశారని మండిపడ్డారు. మిర్చి పంటకు తెగుళ్లు వస్తే జగన్ పట్టించుకోలేదని, కనీసం రైతులకు స్ప్రేయర్లు కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదని దుయ్యబట్టారు. '201419, 201924 మధ్య రైతులకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధంగా ఉన్నాం. వైకాపా హయాంలో రైతు ఆత్మహత్యలు ఎక్కువ జరిగాయి. ధాన్యం కొన్న ఆరు నెలలకు జగన్ డబ్బులు ఇచ్చారు. రేపు చంద్రబాబు దిల్లీ వెళ్తారు. అక్కడ కేంద్రమంత్రిని కలిసి మిర్చి రైతుల సమస్యల గురించి వివరిస్తారు. మరి జగన్ దిల్లీ వెళ్లినప్పుడు ఏనాడైనా రైతుల గురించి మాట్లాడారా? జైలు, బెయిల్ గురించి తప్ప మరో అంశం చెప్పారని సోమిరెడ్డి ప్రశ్నించారు.

## గుంటూరులో జిబిఎస్‌తో మరొకరు మృతి

గుంటూరు : గులియన్ బారీ సిండ్రోమ్ జీబీఎస్‌తో బాధపడుతూ గుంటూరు సర్వజన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మరొకరు బుధవారం మృతి చెందారు. జీబీఎస్ లక్షణాలతో ఈనెల 2న ఆసుపత్రిలో చేరిన షేక్ గౌహర్ జాన్ బుధవారం మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఇటీవల ప్రకాశం జిల్లాకు చెందిన కమలమ్మ ఇదే వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ వ్యాధి బారినపడి ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య పెరుగుతుండడంతో కలకలం రేగుతోంది. జీబీఎస్‌తో మరి కొందరు బాధితులు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.

## గుండెపోటుతో మరో లాయర్ మృతి

హైదరాబాద్ : లాయర్లు గుండెపోటు ఘటనలు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. కోర్టు ఆవరణల్లో కుప్పకూలుతున్నారు. ఓ కేసుకు సంబంధించి తన క్లయింట్ తరుపున వాదనలు వినిపిస్తున్న లాయర్ వేణుగోపాల్ గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. వెంటనే అక్కడున్న తోటి లాయర్లు, కోర్టు సిబ్బంది హాస్పిటల్‌కు తరలించే లోపే మార్గమధ్యలో మృతి చెందారు. ఇటీవల తెలంగాణ హైకోర్టులో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది.. తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సికింద్రాబాద్ కోర్టులో గుండెపోటుతో అడ్వకేట్ మృతి చెందారు. కోర్టు ఆవరణలో ఉన్న బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేస్తుండగా గుండెపోటుకు గురైన వెంకటరమణ మృత్యువాత పడ్డారు. ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయారు. 25 సంవత్సరాలుగా సికింద్రాబాద్ కోర్టులో అడ్వకేట్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ మృతితో లాయర్లు సంతాపం వ్యక్తం చేశారు. వరుస లాయర్ల మరణాలతో సాధారణ ప్రజల్లో కూడా భయం మొదలైంది. లాయర్లు ఈ గుండెపోటు విషయంలో సరైన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. నిత్యం వాదనలు, కేసులతో బిజీగా ఉంటున్న లాయర్లు తమ ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని వైద్యులు సూచిస్తున్నారు.

## 22 నుంచి 24 వరకు కడపలో ప్రాజెక్టుల మహాసభలు

**కరపత్రం విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం**

అనంతపురం : ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీటి సాధనకై ఫిబ్రవరి 22 నుండి 24 వరకు కడప నగరంలో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రాజెక్టులు మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పుట్లూరు మండల అరకటివేముల గ్రామంలో ప్రాజెక్టుల మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ, కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ శాశ్వతవిముక్తికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పంట కాలువలకు పూర్తిగా నిధులు నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం, నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామ పట్టణానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు, సాధించాలన్న లక్ష్యంతో మరో మారు ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు కడపలో జరుగు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలని కరువు సీమకు కృష్ణ జలాలే ఏకైక శరణ్యమని గతంలోనే రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేశాయని ఆ పోరాటాల ఫలితంగా హంద్రీనీవా, గాలేరు, నగరి, ప్రాజెక్టులను తీసుకొని వచ్చారని కానీ నేటికీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్రంలో రాయలసీమ పేరు చెప్పి అన్ని ప్రాజెక్టుల ను పూర్తి చేస్తున్నామన్నారు గాని రాయలసీమలో ఉండే ఎండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. వరుస కరువుతో ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు పండక అప్పులు ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావుల, వలసలకు అనంతపురం జిల్లా నిలయమైనదన్నారు..

## 11 సీట్లు ఇచ్చి ప్రజలే జగన్ బట్టలూడదీశారు

**అధికారులను బట్టలూడదీస్తామని అనడం దుర్మార్గం**

**ఎపి ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు విమర్శ**

గుంటూరు : మళ్లీ అధికారంలోకి వస్తానని జగన్ పగటికలలు కంటున్నారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. పోలీసు అధికారులు, ఉద్యోగులపై ఆయన అవాకులు, చవాకులను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు దించి జగన్ బట్టలూడదీశారని వ్యాఖ్యానించారు. ప్రజలు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చినా ఆయన మారలేదన్నారు. వినుకొండలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ మంగళవారం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రజలు అధికారం నుంచి దించి రోడ్డుపై నిలబెట్టినా జగన్‌కు బుద్ధి రాలేదు. హత్యలు, కిడ్నాప్‌లు, దుర్మార్గాలు చేసిన వాళ్లను జైలుకెళ్లి మరీ ఎవరైనా పరామర్శిస్తారా? జగన్ చట్టాన్ని గౌరవించేవాడైతే ఇలాంటి సంఘ విద్రోహశక్తులను వెనకేసుకొస్తారా?వైకాపా పాలనలో ఏనాడూ పోలీసులు, ఉద్యోగులను గౌరవించలేదు. ఐఏఎస్, ఐపీఎస్‌లనూ ఇబ్బంది పెట్టారు. పోలీసులపై జగన్ నోరు పారేసుకోవడాన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించలేం. ఆయన్ను నమ్మిన విశాల్ గున్నీ, పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతి రాణా టాటా పరిస్థితి ఏమైందో గమనించాలి. నటి జెత్వానీ, రఘురామకృష్ణరాజు కేసుల్లో తప్పులు చేసిన అధికారులు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రాష్ట్రంలో రౌడీయిజం, గూండాయిజం, గుట్కాలు, గంజాయి కనపడకుండా చేసిన పోలీసుల్ని శభాష్ అనాల్సింది పోయి దుర్భాషలాడడం దుర్మార్గం. చంద్రబాబు పాలనలో పోలీసు విభాగం గౌరవం పెరిగింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, అభివృద్ధితో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి గెలుపు ఎప్పుడో ఖాయమైంది. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా ఆలపాటికి, కూటమి ప్రభుత్వానికి అండగా ముందుకు రావడం మంచి పరిణామం. గత ప్రభుత్వంలో నిరుద్యోగులను గాలికి వదిలేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక జాబ్ మేళాలు పెట్టి ఉద్యోగాలు ఇప్పిస్తున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించనున్నాం' అని జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకుడు నాగశ్రీను రాయల్, భాజపా నాయకుడు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట సమీపంలో కారు బీభత్సం

హైదరాబాద్ : హైదరాబాద్ నార్సింగి పరిధిలో కారు బీభత్సం సృష్టించింది. శంకర్‌పల్లి నుంచి నార్సింగి వస్తుండగా.. బుధవారం తెల్లవారుజామున గండిపేట్ సమీపంలో సీబీఐటీ కళాశాల వద్ద పిల్లర్‌ను ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్పందించిన స్థానికులు వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటన జరిగిన తీరుపై ఆరా తీశారు. అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు.

## ఎన్నికల కోడ్ నిబంధనలు బేఖాతర్

**అధికారుల ఆదేశాలను ధిక్కరించిన జగన్**

**గుంటూరు యార్డుకు భారీ కాన్వాయ్‌తో రాక**

గుంటూరు : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బుధవారం గుంటూరు పర్యటనలో భాగంగా మిర్చి యార్డ్ కు వెళ్లి రైతులను పరామర్శించారు. ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయ సమావేశాలు, సభలకు అనుమతి లేదని, జగన్ గుంటూరు పర్యటనకు రావద్దని, ఈసీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా వాటిని జగన్ భేఖాతరు చేశారు. జగన్ రాక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జై జగన్ అంటూ వీరంగం సృష్టించారు.రైతులను పరామర్శించి.. వారితో మాట్లాడిన అనంతరం ప్రతిపక్ష నేతకు ప్రోటోకాల్ ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోడ్ అంటూ కనీసం పోలీస్ అధికారులు లేకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకు కనీసం మద్దతు ధర లేదని, మిర్చి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో అత్యధిక మద్దతు ధర ఇచ్చి రైతుల్ని ఆదుకున్నామని చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడటానికి వస్తుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ 'తప్పకుండా మా ప్రభుత్వం వస్తుంది.... ఆరోజు చంద్రబాబుకి కనీసం సెక్యూరిటీ లేకుండా చేయగలం.. సచివాలయానికి మిర్చి యార్డ్‌కు ఎంత దూరం ఉంది... రైతుల కష్టాలు కనీసం నీకు పట్టడం లేదు' అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని రాజకీయ నేతలు ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జగన్ గుంటూరు పర్యటన కోసం మంగళవారం ఈసీకి అనుమతి కోరారు. అందుకు ఈసీ నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటించవద్దని ఆదేశించింది. ఈసీ ఆదేశాలను జగన్ ఉల్లంఘించి.. బుధవారం గుంటూరులో పర్యటించారు. యార్డ్‌లోకి వస్తే కేసులు నమోదవుతాయని గుంటూరు జిల్లా కలెక్టర్ హెచ్చరించినా వాటిని జగన్, వైఎస్సార్‌సీపీ నేతలు పట్టించుకోలేదు. అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా జగన్ గుంటూరు మిర్చి యార్డ్‌కు వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో మిర్చి యార్డులో రాజకీయ ఫోటోలు, ఫ్లెక్సీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం అంటూ అధికారులు మైకులో ప్రచారం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఎన్సౌన్ మెంట్ చేశారు. అయితే జగన్ పర్యటన జరిపేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఎలాగైనా జగన్ గుంటూరు పర్యటనకు వస్తారని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయగౌరిని గెలిపించడి

**ప్రజల పక్షాన గొంతుకగా ఉండి పోరాడుతారు**

**పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం వినతి**

విశాఖపట్టణం : ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉండే అభ్యర్థిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ బలపరిచిన కోరెడ్ల విజయ గౌరి ప్రజాపక్షంగా ఉంటారని ఆయన చెప్పారు. బుధవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ? 2007లో శాసనమండలి పునరుద్ధరించిన తర్వాత గెలుపొందిన ఎమ్మెల్సీలు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) గా ఏర్పడి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లెక్చరర్ల సమస్యలు, వారి ఉద్యోగ భద్రతపై ఎంతగానో కృషి చేశారన్నారు. పిడిఎఫ్ తరపున పోటీ చేసే ఏ ఒక్క అభ్యర్థి కూడా ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయబోరని, విరాళాలు వసూలు చేయరన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదన్నారు. పిడిఎఫ్ తరపున గెలుపొందే అభ్యర్థి భిన్నమైన వాణిని మండలిలో వినిపిస్తారని, ఇది తమ విధానం అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పనిచేసిన తాను, అలాగే మిగిలిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇదే విధానాన్ని అమలు చేసి నిరూపించడం జరిగిందన్నారు. ఎన్నికలలో విలువలను ప్రచారం చేస్తామన్నారు. ప్రస్తుతం పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న విజయ గౌరి 30 సంవత్సరాల పాటు ఉద్యమాలలో ఉన్నారని, ఆమె కుటుంబం కూడా ఉద్యమాలతో ముడిపడి పనిచేస్తున్నారని తెలిపారు. మొదటిసారిగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పదవికి పిడిఎఫ్ తరఫున మహిళా అభ్యర్థిని పోటీలో నిలపడం జరిగిందన్నారు. గత ఆరున్నర సంవత్సరాలుగా ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా ఆరు లక్షల 50 వేల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు దూరం అయ్యారని చెప్పారు. 32 వేల ప్రాథమిక పాఠశాలలో మూతపడ్డాయన్నారు. ఇందువల్ల 12 వేల టీచర్ పోస్టులు రద్దు కాబడ్డాయని, ఇప్పటి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా మరికొన్ని ప్రాథమిక పాఠశాలలో మూతపడే పరిస్థితి ఉందని, 24 వేల టీచర్ పోస్టులు రద్దు అయ్యే వీలుందన్నారు. ఇష్టం వచ్చిన విధంగా పాఠశాలల విలీనం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, లెక్చరర్లు 1,24,000 మంది ప్రైవేటు టీచర్ల సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు. వీరికి పిఎఫ్, ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు లేవన్నారు. వీరిని కనీసం ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. గతంలో తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 2018లో ప్రైవేటు టీచర్ల సమస్యలపై తీవ్ర స్థాయిలో పోరాటం చేయడం జరిగిందన్నారు. వీరికి సంక్షేమ బోర్డు, వేతన బోర్డు, ప్రత్యేక పెన్షన్, హెల్త్ కార్డులు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాటం చేయడం జరిగింది అన్నారు. వీటిలో కొన్ని అమలు చేసేందుకు ఇస్తామని అంగీకరించిన ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు. ఇటువంటి సమస్యలను పరిశీలించి, పరిష్కారం కోసం కృషి చేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయ గౌరీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఃుడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ? ప్రస్తుతం పోటీ చేస్తున్న కోరెడ్ల విజయ గౌరి, జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డులు పొందారని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పైన, ప్రజా సమస్యల పైన ధర్నాలు, పికెటింగులు వంటి కార్యక్రమాల్లో పాల్గొని అరెస్టు అయిన సందర్భాలు ఉన్నాయన్నారు. మరో ఆరు సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలిగా కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, ఉపాధ్యాయ రంగానికి ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందుకోవాలని ఉద్దేశంతో ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీలో ఉన్నారని చెప్పారు. ఆమెకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్ పాల్గొన్నారు.



# ఐపీఎస్,ఐఎఎస్‌లు పాసవ్వొచ్చు..

## కానీ అమ్మాయిలు సినిమాలకు రావడం కష్టం

సినిమా ఇండ్రస్ట్రీలోకి అమ్మాయిలు రావడంపై ఆసక్తికర విషయాలను పంచుకుంటి నటి ధన్య బాలకృష్ణన్. ఆమె కీలక పాత్రలో వస్తున్న తాజా చిత్రం బాపు ఏ ఫాదర్స్ సూసైడ్ స్టోరీ.. అనేది ఉపశీర్షిక. సీనియర్ నటులు బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ సినిమాకు దయా దర్శకత్వం వహిస్తుండగా.. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో ధన్య మాట్లాడుతూ.. బాపు అనే సినిమా నా కెరియర్‌లో నేను ఎప్పుడూ నా లైఫ్‌లో మర్చిపోని ఒక ప్రాజెక్ట్ ఇది. ఎందు కంటే ఎందుకంటే ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు ఈ సినిమా చేసినందుకు. సిటీ అనేది ఒక శరీరం అయితే పల్లెటూరు అనేది దాని ఆత్మ. అందుకు పల్లెటూరు మీద వచ్చే సినిమాలలో ఒక ఆత్మ దాగి ఉంటుంది. అందుకే మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికి ఒక పల్లెటూరు కథ చేయమని.. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. ముందుగా నేను నటి అవుదాం అనుకుంటున్నాను అని చెప్పినప్పుడు మా నాన్న ఒకే చెప్పినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం. ఇండియాలో అయితే చెప్పాల్సిన పనిలేదు. మేము పాస్ అవ్వొచ్చు కానీ.. అమ్మ నాన్నల్ని ఒప్పించడం వాళ్ళ చుట్టాలు ఉన్న వాళ్ళని ఒప్పించడం అనేది చాలాకష్టం. అలాంటి పరిస్థితుల్లో నాన్న నన్ను నమ్మాడు. నేను ఇండ్రస్ట్రీకి వెళ్లిన అనంతరం కూడా ఎప్పుడు అక్కడ ఎలా ఉంది పరిస్థితి అని అడుగలేదు. అలాంటి ఫ్యామిలీకి అలాంటి నాన్నకి పుట్టినందుకు నేను చాలా గర్వపడుతున్నాను అంటూ ధన్య చెప్పుకోచ్చింది.





# రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్న మణిశర్మ

ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌ను అభిమానుల దానంతోనే ఈ బృహత్ కార్యాన్ని నిర్వహిస్తున్నానని చిరంజీవి చెబుతుంటారు. విశేషం ఏమంటే... సాధారణ ప్రజలు, చిరంజీవి అభిమానులే కాదు... సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేస్తుంటారు. కొంతమంది తమ జన్మదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేసిన సంఘటనలూ ఉన్నాయి. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి. ఈ సందర్భంగా మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవిగారి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది సంతోషంగా ఉంది. ఇది నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా భావిస్తున్నాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి" అన్నారు.



# మోనాలిసా విషయంలో ఆ ఇద్దరి మధ్య గొడవ

## చిత్ర నిర్మాణంలో అడ్డంకులు తప్పవా..?

రాత్రికి రాత్రే వైరల్‌గా మారింది మోనాలిసా. తన తేనె కళ్లు, అందం, చిరునవ్వుతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. దీంతో తన పూసల బిజినెస్ వదిలేసి తన గ్రామంకి వెళ్లిపోయింది. ఇదిలావుంటే మోనాలిసా పరిస్థితి తెలుసుకున్న బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా ఆమె చిత్రాలు చూసి హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని తెలిపాడు. ఇప్పటికే మణిపూర్ నేపథ్యంలో రాబోతున్న ఒక మూవీకి సంతకం కూడా చేసింది మోనాలిసా. ఈ సినిమా కోసమే ప్రస్తుతం యాక్టింగ్ పై ట్రెయినింగ్ కూడా తీసుకుంటుంది మోనాలిసా. మరోవైపు మోనాలిసాకి సంబంధించిన అన్ని పనులను దగ్గరుండి చూసుకుంటున్నాడు దర్శకుడు సనోజ్ మిశ్రా. అయితే సనోజ్ మిశ్రా .. మోనాలిసాతో క్లోజ్‌గా ఉండటంపై బాలీవుడ్ నిర్మాత జితేంద్ర నారాయణ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సనోజ్ మిశ్రాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సనోజ్ మోనాలిసాను పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారని, ఆమెను ట్రాప్ చేస్తున్నారని, తప్పుదారి పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. తాజాగా ఈ వ్యాఖ్యలపై సనోజ్ మిశ్రా స్పందించారు. మోనాలిసా నా కూతురు లాంటిదని తెలిపాడు. ఆమె నా కూతురు వయసు ఉంటుంది. నేను ఆమెను వేధించట్లేదు. ఆమె ఇష్టపూర్వకంగానే సినిమాలో నటిస్తుంది. మోనాలిసా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆమెను నేనే యాక్టింగ్ నేర్పిస్తున్నాను. ఇది తప్పుదోవ పట్టించడం కాదు. తనకి యాక్టింగ్ వచ్చింది అన్నప్పుడు సినిమా స్టార్ట్ చేస్తానని తెలిపాడు. మరో వైపు జితేంద్ర నారాయణ్‌పై కూడా విమర్శలు కూడా గుప్పించాడు. తన అబద్ధాలతో మొత్తం దేశాన్నే ట్రాప్ లోకి లాగుతున్నాడని మండిపడ్డారు. ఇక వీరిద్దరి గొడవతో ప్రాజెక్ట్ ఆగిపోతుందేమోనని భయపడుతుంది మోనాలిసా.



# రాజమౌళికి లవ్ ట్రాక్.. అది నిజమేనా.. ఏఐ సృష్టా..?

టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళి సినిమాల్ని డైరెక్ట్ చేయడమే కాదు.. ఆయన తీసే సినిమాల్లో అప్పుడప్పుడు ఏదో ఒక మూలన అతిథి పాత్రలో మెరుస్తుంటారు. సై', 'మజ్ను', 'బాహుబలి', 'కల్కి 2898 ఏడీ' వంటి చిత్రాల్లో ఆయన కనిపించిన సంగతి తెలిసిందే. సినిమాల్లోనూ కాదు గతంలో ఓ సీరియల్‌లోనూ ఆయన నటించారు. దీనికి సంబంధించిన రేర్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అందులో ఆయనకో లవ్ ట్రాక్ ఉంది. అది ఎవరితో అనుకుంటున్నారా? ఇప్పటి పాపులర్, హాట్ యాంకర్ రష్మీ గౌతమ్‌తో. వీరిద్దరికీ లవ్ స్టోరీ ఏంటి అనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ చదివేయండి.. ఇప్పుడు స్టార్ యాంకర్‌గా, నటిగా కొనసాగుతున్న రష్మి కెరీర్ బిగినింగ్‌లో టీవీ సీరియల్స్ కోసం వర్క్ చేసింది. ఆమె ప్రధాన పాత్ర పోషించిన సీరియల్ 'యువ'. అప్పట్లో ట్రెండ్ సృష్టించిన ఈ సీరియల్‌లో రాజమౌళి గెస్ట్ రోల్‌లో కనిపించారు. ఇందులో రాజమౌళి రష్మీపై ఒక సరదా లవ్ ట్రాక్ ఉంటుంది. 'ఐ లవ్ యూ' అంటూ ఆమె తన మనసులోని మాట చెబుతుంది. అందులో రష్మి రేడియో జాకీగా పని చేస్తుంది. రాజమౌళి రేడియో వ్యూవర్‌గా రోజు గంటలపాటు మాట్లాడటంతో లవ్ పుట్టికొస్తుంది. అది ఎంత వరకూ వెళ్లింది అనేది ట్రాక్. దీనికి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు వండర్‌గా ఫీల్ అవుతున్నారు. వీరిద్దరూ ఎప్పుడు నటించారు? ఇదెప్పుడు జరిగిందంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరికొందరేమో ఇది నిజం కాదని.. ఏఐ జనరేటెడ్ వీడియో అని కామెంట్స్ చేస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన రాజమౌళి 'శాంతి నివాసం' అనే సీరియల్‌తో దర్శకుడిగా మారారు. తదుపరి ఆయన స్టూడెంట్ నం. 1'తో వెండితెరకు దర్శకుడిగా పరిచయమయ్యారు. అక్కడి నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ జక్కన్న సాధించిన ఘనత అందరికీ తెలిసిందే! ప్రస్తుతం ఆయన మహేశ్‌బాబు ప్రాజెక్ట్ కోసం వర్క్ చేస్తున్నారు.



# ప్రభాస్ స్పీరిట్ ప్రాజెక్టులో డైరెక్టర్ వంగా కండీషన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. దాదాపు రూ. 300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా కోసం దర్శకుడు సందీప్ వంగా నటినటులందరికి కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రాజమౌళి ఎస్ఎస్ఎంబీ ప్రాజెక్ట్ కోసం చిత్రబృందానికి కండిషన్స్ పెట్టిన విషయం తెలిసిందే. రాజమౌళి సినిమా కంప్లీట్ అయ్యేంతవరకు మూవీకి సంబంధించిన ఎటువంటి అప్‌డేట్‌లను బయటపెట్టడానికి వీల్లేదంటూ బాండ్ కూడా రాయించుకున్నాడు రాజమౌళి. అయితే ఇదే పనిని ఇప్పుడు సందీప్ కూడా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్‌తో తెరకెక్కించబోతున్న సినిమాకి సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే సినిమాలో నటించే నటినటులతో పాటు హీరో హీరోయిన్లకి కూడా ఎటువంటి అప్‌డేట్స్ బయటపెట్టవద్దని బాండ్ రాసుకోబోతున్నట్లు తెలుస్తుంది.



# గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ

చైల్డ్ ఆర్టిస్ట్ గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్ లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో ఫుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోంది బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్ తో ఆకట్టుకుంటుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫొటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com